# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త


శనివారం 01, జులై 2023 | 16 పేజీలు




16లో...

## గ్రూప్4 పరీక్షకు
# సర్వం సిద్ధం

- జిల్లాలో 77 కేంద్రాలు... 27 వేల మంది అభ్యర్థులు
- అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి
- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



- శకుని పాత్రలు వెళ్లిపోయాయి
- వెన్నుపోటుదారులు వెళ్లిపోయారు
- ఇక పోడు రైతులకు రైతు బంధు
- 13,139.04 ఎకరాల పోడు రైతులకు పాస్ పుస్తకాలు
- ఖమ్మం జిల్లాలో పట్టాల పంపిణీ సభలో మంత్రి హరీశ్‌రావు

వివరాలు 2లో..

## పార్టీకి పట్టిన పీడ..
# విరగడయ్యింది

**ఖమ్మం, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లాలో పార్టీకి పట్టిన పీడ విరగడయ్యిందని, శకుని పాత్రలు వెళ్లిపోయాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పార్టీలో ఇంతకాలం ఉన్న పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే వాళ్లు వెళ్లిపోయారంటూ విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిన రైతులకు ఇక నుండి రైతుబంధు, ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రం భక్తరామదాసు కళాక్షేత్రంలో అర్హులైన 6589 మందికి గాను 13,139.05 ఎకరాలకు పోడు రైతులకు పట్టాలను మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు.



## బీఆర్ఎస్ పతనం ఖమ్మం నుంచే..
# ప్రారంభం

- జూన్ 2న తెలంగాణ జన గర్జన సభలో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- సభకు ఆటంకం కలిగిస్తే అడ్డు గోడలు కూల్చేస్తాం
- జనగర్జనలో బీఆర్ఎస్ సభకన్నా 10 తలలు ఎక్కువగానే ఉంటాయి
- ఏర్పాట్లు అద్భుతం.. ఖమ్మంలో పదికి పది సీట్లు ఖాయం
- ఈ సారి ఒంటికన్ను శివరాసన్‌ను ఇంటికి పంపిస్తాం
- ఖమ్మంకు రేణుక, భట్టి రెండు కళ్లు.. శీనన్న మూడో కన్ను
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

2లో...

**ఖమ్మం, ప్రభాతవార్త**

తెలంగాణలో చంద్రశేఖర్‌రావు పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, ఖమ్మం నుంచే బీఆర్ఎస్ పతనం ప్రారంభం అవుతుందని టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సభకు ఆటంకాలు కల్పిస్తే తొక్కేస్తాం అని హెచ్చరించారు. భట్టి విక్రమార్క 1300 కిలోమీటర్ల యాత్రతో స్ఫూర్తి నింపారన్నారు. గతంలోనే ఖమ్మం ప్రజలు పది సీట్లకు ఒక్క సీటే

## ఖమ్మం సభకు ప్రభుత్వం అడ్డంకులు : పొంగులేటి





# దగాకోర్.. ఫెర్టిలైజర్స్

- పోటాష్ అమ్మకాల్లో గోల్‌మాల్
- పోషకాలు లేని ఎరువుల విక్రయాలు
- అవాక్కయిన వ్యవసాయ శాఖ
- ఎంతో కాలంగా సాగుతున్న మోసాలు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేటలో ఎరువుల అమ్మకాల్లో నిలువునా మోసాలకు పాల్పడుతున్న వ్యవహారం ఒకటి వెలుగు చూసింది. పేర్లెందుకు దాచడం గానీ., పట్టణంలోని గ్రోమోర్ వారు విక్రయిస్తున్న "ఆర్గానిక్ పోటాష్" కి., కొందరు స్థానిక వ్యాపారులకు మధ్యన ధరలతోపాటు., పోషకాల విషయంలో కూడా చాలా వ్యత్యాసం బయట పడింది. ఇది చాలా ముఖ్యమైన అంశం. రైతాంగమంతా నమ్మకాలతోనే వారి వారి ఎరువుల దుకాణాలనుంచి కొనుగోళ్ళు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. దీంతో కొందరు డీలర్లమీద రైతాంగానికి నమ్మకం కూడా ఏర్పడుతుంది. ఆ వ్యాపారి ఎలాంటి సరుకు ఇస్తున్నాడు ? ఇందులోని పోషకాల వివరాలేమిటి ? ధరల్లో ఏదేని వ్యత్యాసమున్నదా ? అనే కోణంలో చూడకుండా వాడకాలు జరిగిపోతుంటాయి. ప్రతీ చోటా ఇలాంటి పరిస్థితే దాదాపు 2లో...



16లో...

## మెడికల్ కళాశాల తరగతుల నిర్వహణకు
# అన్ని ఏర్పాటు చేయండి

- పాత కలెక్టరేట్ భవనంలోని 8 ఎకరాల్లోని భవనాలను, ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రులు హరీష్, పువ్వాడ

# ఆదివాసీల దేవుడు సీఎం కేసీఆర్



2లో...

- గిరిజనులకు పోడు పట్టాలు ... ఎన్నో సమస్యలకు చెక్
- గిరిజనులపై కేసుల ఎత్తివేతకు చర్యలు
- శతాబ్దంలో పరిష్కారం కాని సమస్యను దశాబ్దంలోనే పరిష్కరించిన ఘనుడు కేసీఆర్
- గత పాలకులు ఓట్ల కోసం గిరిజనులను వాడుకున్నారు
- 1.55 లక్షల మందికి 4 లక్షల ఎకరాలు పంపిణీ
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే - మళ్లీ కేసీఆరే సీఎం
- పోడు పట్టాల పంపిణీలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు
- పాల్గొన్న రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు

**కొత్తగూడెం, జూన్ 30 - ప్రభాతవార్త:**

75 ఏళ్లు పరిపాలించిన వాళ్లు పరిష్కరించలేకపోయినా పోడు భూముల సమస్యను సీఎం కేసీఆర్ దశాబ్దకాలంలోనే పరిష్కరించి ఆదివాసీల దేవుడయ్యాడని మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్‌లు అన్నారు. జిల్లాలోని పాల్వంచ సుగుణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అర్హులైన పోడు రైతులకు భూమి

# పార్టీకి పట్టిన పీడ విరగడయ్యింది

(మొదటి పేజీ తరువాయి..)

తొలుత గురువారం అకాల మరణం చెందిన సాయిచంద్ మృతి పట్ల మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిముషాల మౌనం పాటించారు.

ఖమ్మం, సత్తుపల్లి, వైరా, ఇల్లందు నియోజకవర్గాల పరిధిలోని 77 గ్రామ పంచాయతీలు, 9 మండలాల పరిధిలో ఉన్న 6589 మంది పోడు రైతులకు గాను 13,139.04 ఎకరాలు పోడు రైతులకు పాస్ పుస్తకాలను మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఆసక్తికర కామెంట్స్ చేశారు. మాకు వద్దు అని పక్కనపెట్టిన అలాంటి వాళ్లను కాంగ్రెస్ తీసుకుంటున్నదని, అరాచక వాది అని అన్నోళ్లను ఇప్పుడు అదే పార్టీలో భట్టి చేర్చుకుటున్నాడని విమర్శించారు.

ఇంతక ముందు ఒకటి గెలిచిన తొమ్మిది ఓడినం, ఈసారి ఖమ్మంలో పదికి తొమ్మిది స్థానాలు గెలుస్తామన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో ఆసరా రూ.2వేలు, నాలుగు వేలు ఇస్తున్న రాష్ట్రం ఉందా..? కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో రైతు బంధు, రైతు బీమా పథకాలు ఇస్తున్న రాష్ట్రం ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి అమలు జరుగుతుంది.. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నారని చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులాంటిది కట్టారా.. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కేసీఆర్ కిట్లు ఇస్తున్నారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలోనైనా తెలంగాణలో అమలవుతున్న ఏ ఒక్క పథకమైన అమలవుతుందా.. కాంగ్రెస్ పాలనలో రైతన్నలు కరెంటు కోసం సబ్ స్టేషన్ల ముందు ధర్నాలు చేయలేదా దమ్ముంటే చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నలు ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యలు లేవా ఖమ్మం వస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. వారి వెంట స్పెషల్ సీఎస్ రామకృష్ణరావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములు నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, కార్పొరేటర్‌లు, మాజీ ఎమ్మెల్యేలు మదన్‌లాల్, బాణోత్ చంద్రావతి, అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పతనం ఖమ్మం నుంచే ప్రారంభం

బీఆర్ఎస్‌కు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న ఒంటికన్ను శివరాసన్ కూడా గెలవడని, ఇంటికి పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. జులై 2న ఖమ్మంలో జరగనున్న రాహుల్ గాంధీ పాల్గొననున్న జనగర్జన సభ ఏర్పాట్లు ను పరిశీలించిన అనం తరం సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు అధికా ర పార్టీ ఆటంకాలు కల్పించడంపై విమర్శలు గుప్పించారు. 15వందల ఆర్టీసీ బస్సుల కోసం రూ.2కోట్లు చెల్లించి తీసుకుం టామంటే ముందు సరే అన్న అధికారులు తర్వాత ప్రభుత్వ పెద్దల ఆదేశాలమేరకు ప్రధానంగా రవాణా శాఖ మంత్రిగా ఉన్న పువ్వా డ అజయ్ కుమార్ ఇవ్వొద్దన్నారని అధికారులు చెబుతు న్నారని ధ్వజమెత్తారు. ఇదేనా ఆర్టీసీకి లాభం చేసే పద్దతి అన్నారు. తాము ఉచితంగా బస్సులు తీసుకో వడం లేదని, నష్టాల్లో ఉన్న సంస్థను ఆదుకుం దామని, సిబ్బందికి మేలు చేద్దామని అనుకుంటే వారు నిరాకరించడం విడ్డూరంగా ఉందన్నారు.

### జిల్లాకు పొంగులేటి మూడో కన్ను

ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో ఒక కన్ను రేణుకా చౌదరి అయితే మరో కన్ను సీఎల్పీ నేత భట్టి అని మూడో కన్ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడో కన్ను పవర్ ఎలా ఉంటుందో తెలుసుగా అని చమత్కరించారు. జిల్లాలో ఎలాంటి విభేదాలూ లేకుండా అందరూ ఒక్కటై పని చేయాలని అందుకు ఏఐసీసీ కూడా పరిశీలకులను పంపుతుందన్నారు. సభ నిర్వహణ కోసం పొంగులేటి తోడుగా ఇక్కడ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు కాకుండా ఏఐసీసీ బృందం ఒకటి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు రోహిత్ చౌదరి, రాష్ట్ర నాయకులు మధు యాష్కి, వి హనుమంతురావు, సితక్క, బలరాం నాయక్, పొదెం వీరయ్య, మహేష్ కుమార్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల దేవుడు సీఎం కేసీఆర్

హక్కు పట్టాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు, రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు పంపిణీ చేశారు. తొలుత సభలో నిన్న అకాల మరణం చెందిన వేద సాయిచంద్ మృతికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ... పోడు పట్టాలు పొందిన రైతులు నేడు అన్నదాతలు అయ్యారని అన్నారు. ఎన్నో ఏళ్ల నాటి సమస్య పరిష్కారంతో పోడు రైతులు రైతులయ్యారని, పోడు గోడుకు నేటి నుంచి వీడ్కోలని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 4లక్షల 6 వేల పట్టాలు ఇస్తుంటే ఒక్క భద్రాద్రి జిల్లాలోనే 1,51,195 ఎకరాలకు హక్కు పత్రాలు ఇస్తున్నట్లు చెప్పారు. పట్టాతో నేటి ప్రభుత్వం ద్వారా పది రకాల సేవలు పొందడానికి అర్హులయ్యారని అన్నారు. కొత్తగూడెంలో 4541 మందికి గాను 15,311.27 ఎకరాలు, భద్రాచలంలో 6515 మందికి గాను 16,211.02 ఎకరాలు, ఇల్లెందులో 12,347 మందికి 36,588.37 ఎకరాలు, పినపాకలో 9418 మందికి గాను 52,438.39 ఎకరాలు, అశ్వారావుపేటలో 9418 మందికి గాను 28.817.15 ఎకరాలు, వైరాలో 1812 మందికి గాను 4826.40 ఎకరాలు, జిల్లాలో మొత్తం 50,595 మందికి పోడు రైతులకు 1,51,195 ఎకరాలు పంపిణీ చేశారు. కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం అని, పోడు భూముల పట్టాలు పంపిణీ ప్రక్రియ నేడు పండుగ వాతావరణంలో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మీకు ఎలాంటి భయం లేదు, పోడు గోడుకు వీడ్కోలు, మీ వద్దకు ఇక ఏ అధికారి కూడా రాడని, రాష్ట్రం మొత్తం 4 లక్షల ఎకరాలకు పట్టాలు ఇస్తే, భద్రాద్రి జిల్లాలో 55 వేల మంది రైతు కుటుంబాలకు సగటున 3 వేల ఎకరాలు ఇచ్చామని అన్నారు. పట్టాలు అందుకోవడం వల్ల మీకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ధరణిలో మీ పేరు ఎక్కడం, మీకు పాస్‌బుక్ రావడం, ఎకరాకు రూ.10 వేలు రైతులబందు డబ్బులు పడటం, ఉచిత విద్యుత్, ఏ కారణంతోనైనా రైతు చనిపోయినా రైతుబీమా కింద రూ.5 లక్షలు, అటవీ అధికారుల వేదింపులు ఉండవన్నారు. మీపై పెట్టిన కేసులు తొలగించేలా సీఎం వద్దకు తీసుకెళానతమని, వారసత్వ హక్కు భూమిపై వస్తుందని అన్నారు. 2417 తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి దశాబ్దాల కలను సాకారం చేసినట్లు చెప్పారు. గిరిజనుల సంక్షేమం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో 50 కోట్లతో గిరిజన , బంజారా భవనాలను నిర్మించడం జరిగిందని అన్నారు. 22 మహిళా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంచం ఎక్కిన మన్యం ప్రజలకు నేడు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజనులకు రూ.20 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మిస్తున్నట్లు చెపానవరు. రూ.221 కోట్లతో త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 8 లక్షల మందికి 83 వేల కోట్లు రైతుబంధు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ... రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలకు నేడు పోడు పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గిరిజనులకు ఎంతో విలువైన భూములు పట్టాలు ఇచ్చి యజమానులను చేస్తున్నామని, ఒక మంచి బృహత్తర కార్యక్రమంలో భాగస్వామనయం అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గిరిజన ప్రజలతో తనకు సన్నిహితం ఉందని, నేను ఈ ప్రాంత వాసినేనని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,51,195 ఎకరాలకు పోడు పట్టాలు ఇవ్వడం పట్ల 50 వేల కుటుంబాలకు జీవనాధారం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ... పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి పట్టాలు పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. ఏళ్లనాటి సమస్యను పరిష్కారం చేసిన మంచిరోజని సమస్యను పరిష్కరించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పోడు పట్టాలు పొందని ప్రతీ ఒక్కరికీ రైతుబంధు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. పోడు సమస్య ప్రతీ రోజు యుద్ధ వాతావరణం ఉండేదని, గొడవలు జరుగుతాయనో భయాందోళనలు ఉండేవని చెప్పారు. తీవ్రమైన ఇబ్బందులు ఉండేవని అప్పుడు నేడు కూడా ఆవేదనకు గురయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప గొప్ప కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు.

ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు మట్లాడుతూ... తరతరాలుగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యను పరిష్కరించడం గొప్ప విషమని అన్నారు. భూ వివాదాలు సందర్భంగా గిరిజనులపై నమోదు చేసిన కేసులను కూడా ఎత్తివేయాలని మంత్రిని కోరడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యను కేవలం దశాబ్దంలోనే పరిష్కరించి అద్భుత నాయకుడు, పాలకుడు కేసీఆర్ అన్నారు. గత పాలకులు ఆదివాసీలను, గిరిజనులను ఓట్లు పొందేందుకు వాడుకున్నారని, సీఎం కేసీఆర్ అందుకు భిన్నంగా ఆలోచించి, గిరిజనులకు భూమిపై హక్కు కల్పించిన ఘనుడని అన్నారు. దాదాపు 80 లక్షల కోట్ల విలువైన భూమిని పేదలకు పంచడం చరిత్ర అన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మరలా కేసీఆర్ సీఎం అవుతారని అన్నారు. ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్‌లు మాట్లాడుతూ... అనేక సంవత్సరాలుగా అడవి తల్లిని నమ్ముకొని జీవించే ఆదివాసీ బిడ్డలకు, పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి వారి జీవితానికి వారు జీవించడానికి భూమి హక్కు కలినపంచారని అన్నారు. ఆదివాసీ, బంజారా రైతులు అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకొని వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, కానీ పోడు కొట్టుకోవడం నేరమని ఫారెస్టు వాళ్లు ఇబ్బందులకు గురి చేసే వారిని దానితో గిరిజనులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వంతో చర్చించగా ప్రభుత్వం వారికి పట్టాలు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్‌లు మాట్లాడుతూ... జిల్లాలోని గిరిజన రైతులకు పోడు వ్యవసాయం ద్వారా జీవించడానికి , వారికి హక్కు పత్రాలు కల్పించడానికి జిల్లాలోని అధికారులు, శాసనసభ్యులు సహకారంతో సుధీర్ఘ కసరత్తు చేసి ఎటువంటి తప్పులు లేకుండా లేకుండా గిరిజనులకు పోడు పట్టాలు సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్, జిల్లాకలెక్టర్ అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్, ఎస్పీ డాక్టర్ వినీత్, అటవీ అధికారి రంజిత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు ప్రభుత్వం అడ్డంకులు : పొంగులేటి

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఖమ్మం కాంగ్రెస్ సభకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే బస్సులు ఇవ్వొద్దని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. డిపోల నుండి 1500 బస్సులు కోరితే మొదట ఇస్తామన్నారన్న పొంగులేటి ఇప్పుడు ఆర్టీసీ అధికారులు మాట మార్చారని మండిపడ్డారు. సభకు కార్యకర్తలు సొంత వాహనాలపై రావడానికి సిద్ధపడ్డారని తెలిపారు. ఖమ్మం సభను విఫలం చేసేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తోందన్నారు. ఈ క్రమంలోనే సభకు పది కిలోమీటర్ల దూరంలో చెక్‌పోస్టులు పెట్టి అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఖమ్మం సభ జరిగే రోజు మంచినీటి సరఫరా లేకుండా కుట్ర చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీకి స్వాగతం పలికేందుకు వచ్చే వారు టెర్రరిస్టులు కాదన్నారు. బీఆర్ఎస్ సభను తలదన్నేలా కాంగ్రెస్ సభ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# దగాకోర్ ఫర్టిలైజర్స్

(మొదటి పేజీ తరువాయి..)

ఉంటుంది. పైగా అరువుల కారణంగా కూడా వ్యాపారిని ప్రశ్నించే పరిస్థితి లేనందున.,కొందరు డీలర్లు నమ్మకంగా మోసాలకు పాల్పడుతున్నట్లు కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే ఒక ఆసక్తికర వ్యవహారం ప్రభాతవార్త పరిశీలనకొచ్చింది.

### ఆర్గానిక్ పొటాష్‌లో మర్మం :

పట్టణంలోని గ్రోమోర్ వారు ఆర్గానిక్ పొటాష్ 50 కిలోల బస్తాని రూ.999 కి అమ్ముతున్నారు. స్థానిక దుకాణాలు కొన్నింట్లో ఇదే ఆర్గానిక్ పొటాష్ 50 కిలోలను ఎంఆర్‌పి రూ.900 కి విక్రయిస్తున్నారు. ఇది ఆ కంపెనీ బస్తామీద ఉన్న ధర. తెలిసిన వాళ్ళకయితే దీన్నే రూ.700కి కూడా త్యాగం చేస్తారు. కిలో యూనిట్ సేల్ ధర రూ.18 గా బస్తామీదే రాసి ఉంటుంది. ఇక్కడే గందరగోళం బయట పడింది. గ్రోమోర్ వారు రూ.999 లకు విక్రయించే పొటాష్‌లో పొటాష్‌తో పాటుగా "కాల్షియం-మెగ్నీషియం-సల్ఫర్" అనే మరో మూడు ఎలిమెంట్స్‌తో కలిపి ఈ ఆర్గానిక్ పొటాష్‌ని అమ్ముతున్నారు. అంటే మొత్తం నాలుగు అంశాల పోషకాలు ఇందులో ఉంటాయన్నమాట. దీని 50 కిలోల ధర రూ.999. అదే స్థానిక వ్యాపారులు కొందరు అమ్ముతున్న పొటాష్‌లో కేవలం ఒక్క పొటాష్ మాత్రమే ఉన్నది. ఒకవేళ రూ.700 లకి ఇచ్చినా మరి ఇందులో "సిఎంఎస్" లు లేవుకదా. ఇవి కలిగి ఉన్న పొటాష్‌కి అవి లేని దానికీ కేవలం రూ.90 నుంచి గరిష్ఠంగా రూ.300 లు మాత్రమే తేడా ఉన్నది. ఈ డబ్బుతో కాల్షియం-మెగ్నీషియం-సల్ఫర్ వంటి కాంపొనెంట్స్‌ని ఈ వ్యాపారులు సరఫరా చేయగలరా ? అంటే చేయలేమని వాళ్ళే అంగీకరిస్తున్నారు. అంటే ఒక్క పొటాష్ మాత్రమే ఉన్నదానికి రూ.700నుంచి రూ.900 వసూలు చేస్తుండగా, గ్రోమోర్ వారు మాత్రం అన్నీ కలిగి సంపూర్ణపు పొటాష్‌ని రూ.999కి అందిస్తున్నారు. సిఎంఎస్ ని మళ్ళీ అదనంగా కొనుగోలు చేయాలంటే దానికి మళ్ళీ అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ధృవపడింది. పోనీ ఈ విషయాన్ని సదరు వ్యాపారులు రైతుకు విడమరచి చెబుతున్నారా అంటే అదీ లేదు. పొటాష్ అంటే పొటాష్ అంటూ రైతులు పట్టుకుపోతున్నారు తప్ప, ఇందులోని మర్మాన్ని ఎవ్వరూ చెప్పడంలేదు. దీనిపై ప్రభాతవార్త ఒక వ్యాపారిని ప్రశ్నిస్తే, ఆయన వద్ద సమాధానం లేకుండా పోయింది. ఏదేదో పొంతన లేని సమాధానం చెప్పాడు. అంతే కాదు స్థానిక వ్యాపారులకు బయటినుంచి పొటాష్‌ని సరఫరా చేసే వ్యవస్థలో కూడా చాలా లోపాలు బయటపడుతున్నాయి. ఒక గ్యారంటీ లేకుండా పోయింది. ఒక కంపెనీ కాదు ఒక భరోసా లేదు. ఎవరుపడితే వారు ఏవేవో కంపెనీల పేరుతో విచ్చలవిడిగా దిగుమతి అయిపోతున్నది. నియంత్రించే వ్యవస్థే లేకుండా పోయింది.

### గుడ్లు తేలేసిన వ్యవసాయ శాఖ :

సిఎంఎస్ కలిగి ఉన్న పొటాష్‌కి.,కేవలం పొటాష్‌కి మధ్య ధరల్లో కేవలం రూ.90 మాత్రమే వ్యత్యాసం ఉన్నదని, ఎరువుల వ్యాపారులు ఇలా చేయడం తప్పుకదా అని స్థానిక వ్యవసాయాధికారి నవీన్ వద్ద ప్రస్తావించగా.,ఇంత మోసం జరుగుతున్నదా అంటూ ఆయనే గుడ్లు తేలేశారు. తాను విచారణ చేస్తానని చెప్పి మళ్ళీ ఓ గంటలో ఫోన్ చేశారు. నిజమే పట్టణంలోని కొన్ని ఎరువుల దుకాణాల్లోని ఆర్గానిక్ పొటాష్‌లో సిఎంఎస్ కాంపొనెంట్స్ లేవనే విషయాన్ని ఆయన అంగీకరించారు. మరి అలాంటప్పుడు ఇంత ధర వసూలు చేయడం రైతులను వంచించడమా కాదా అని అడిగితే అసలు ఆయనవద్దనే సమాధానం లేదు. నిజానికి ఈ వ్యవసాయశాఖ చేయాల్సిన పనులే ఇవి. నిరంతర పర్యవేక్షణ ఉండాలి. ఎరువులు-పురుగుమందుల ధరల్లోని వ్యత్యాసం, వాటి నాణ్యత, వంటి అంశాలను తనిఖీ చేయాల్సి ఉంది. కానీ తాజా వ్యవహారంలో యంత్రాంగం అలక్ష్యం వహిస్తున్నట్లు లెక్క. ఈ ఆర్గానిక్ పొటాష్ అమ్మకాల్లోని మరిన్ని మోసాలను వచ్చే సంచికలో అందించడం జరుగుతుంది.

# డాక్టర్స్ అందరూ బిపిన్ చంద్రరాయ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



కార్పొరేషన్, జూన్ 30 (ప్రభాతవార్త): డాక్టర్స్ అందరూ డాక్టర్ బిపిన్ చంద్రరాయ్‌ను స్ఫూర్తిగా తీసుకొని వైద్య సేవలు అందచేయాలని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ప్రజా సంఘాల వేదిక పిలుపునిచ్చింది. శుక్రవారం చిన్నారి పిల్లల వైద్యశాలలో డాక్టర్ కె.వి. కృష్ణారావును కలిసి పేదలకు ఎంతో కొంత మేర ఉచితంగా సేవ చేస్తూ డాక్టర్ బిపిఎన్‌రాయ్‌ను స్ఫూర్తితో సేవ చేస్తున్నందుకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు అభినందనలు తెలిపింది. అనంతరం విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు, కో కన్వీనర్లు గుంతేటి వీరభద్రయ్య, పెరుగు వెంకట రమణ యాదవ్, వల్లపు సోమరాజ్ మాట్లాడుతూ బిపిఎన్‌రాయ్ బెంగాల్ ముఖ్యమంత్రిగా విధులు నిర్వహిస్తూనే ప్రతిరోజూ ఒక గంట పాటు మారుమూల గ్రామానికి వెళ్ళి పేదలకు ఉచితంగా వైద్యం అందించే వారన్నారు. డాక్టర్ రాయ్ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని కూడా గడిపారన్నారు. అయన జన్మదినం సందర్భంగా జులై 1వ తేదీని డాక్టర్స్ డేగా నిర్వహించుకుంటున్నామన్నారు. డాక్టర్ రాయ్‌కు భారతరత్న కూడా అందించారన్నారు. బిపిఎన్ రాయ్‌ను స్ఫూర్తిగా తీసుకొని పేదలకు ఎంతో కొంత మేర ఉచితంగా సేవలు అందచేస్తే బిపిఎన్ రాయ్‌ను అదే నిజమైన నివాళి అన్నారు. గాలి, నీరు, ఎంత అవసరమో ప్రస్తుతం ప్రతి వ్యక్తికి వైద్యం కూడా అంత అవసరమైందన్నారు. దేశంలో చాలా మంది పేద వారు ఉన్నారని వారికి వైద్యం ఖరీదు కాకూడదన్నారు. ప్రతి డాక్టర్ ప్రతి రోజూ పేదలకు అతి తక్కువ ఖర్చుతో ఉన్నతమైన వైద్య సేవలందించాలని కోరారు. ఈకార్యక్రమంలో బచ్చల పద్మాచారి, పగడాల నరేందర్, ఎస్‌కె మస్తాన్, దాసరి శ్రీనివాస్, కామప్రభాకర్, కాకుమూరి రామారావు, గుణమాల ఆంజనేయులు , గుమ్మడి రామకృష్ణ, గాదరి బాబు, చింతపల్లి వెంకటేశ్వర్లు , రాము తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు గోపయ్య మృతి



మధిర,జూన్30,ప్రభాతవార్త: మధిర మండల పరిధిలోని జిలుగుమాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు దోర్నాలగోపయ్య(83) శుక్రవారం ఆయన స్వగృహంలో ఆకస్మికంగా మృతిచెందారు. ఈయన మనవడు నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దోర్నాలవెంకటరవి. ఈయన మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్‌నాయకులు, మాజీ మండలకమిటీ అధ్యక్షుడు జవ్వాజి ఆనందరావు, కర్లపూడిఅప్పారావు, గురుబ్రహ్మం,రావుట్ల పుల్లాచారి,జిల్లేపల్లిప్రసాద్ లతో పాటు పలువురు గోపయ్య పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢసంతాపాన్ని వ్యక్తంచేసారు. మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీకి ముఖ్యనాయకులుగా యువతరం నుండి పాటుపడిన గోపయ్య తుదివరకు కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి కృషిచేసారన్నారు. ఈయన మృతి పార్టీకి తీరనిలోటన్నారు.

## కదంబ కార్యక్రమంలో పాల్గొన్న అన్నారుగూడెం విద్యార్థినీ విద్యార్థులు



తల్లాడ, జూన్ 30, ప్రభాతవార్త: కొత్తగూడెం ఆకాశవాణిలో కదంబ కార్యక్రమంలో శుక్రవారం అన్నారుగూడెం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు ఉపాధ్యాయినీ యలగందుల సుచరిత తమ విద్యార్థులతో కదంబ కార్యక్రమాన్ని సమర్పించారు. వారి నేతృత్వంలో మండల పరిధిలోని విద్యార్థులు ప్రవీణ్, ఈక్షిత, భాస్మిన్, సంజనలు పాల్గొన్నారు. ఏకపాత్రాభినయం, కథ, గేయ పద్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసీ గ్రామంలో దోమతెరలు పంపిణీ



పినపాక,జూన్30,ప్రభాతవార్త: మండలపరిధిలోని వలసగ్రామమైన చింతలపాడు ఆదివాసీలకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ యువనేత సీతక్క తనయుడు దనసరి సూర్య దోమతెరలను అందజేశారు. సూర్య మాట్లాడుతూ వర్షాకాలంలో ఆదివాసీలు మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ, విషజ్వరాల బారిన పడకుండా వుండేందుకు దోమతెరలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఆదివాసీలు గ్రామంలో నెలకొన్న సమస్యలను విన్నవించగా త్వరలోనే పరిష్కరిసా_నని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూర్య టీంసభ్యులు అచ్చా నవీన్,గొంది రాధ,చందా వరప్రసాద్,ఉప్పల సతీష్,బండారు గిరిప్రసాద్,నర్ర ఉమేష్,సురేష్,నరేష్, మహేందర్,రాకేష్, సందీప్,వినోద్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పల్టీ కొట్టి వ్యక్తి మృతి





టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి మండలంలోని మొక్కంపాడు గ్రామ సమీపంలో ట్రాక్టర్ పల్టీ కొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. బోడు ఎస్సై బత్తిని రంజీత్‌కుమార్ కథనం ప్రకారం మొక్కంపాడు గ్రామానికి చెందిన కుంజా వెంకటేశ్వర్లు (48) తన స్వంత పోలంలో ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతుండగా అదుపు తప్పి పక్కనున్న కాలువలో పడిపోవడంతో బలమైన గాయాలు తగలడంతో గమనించిన కుటుంబ సభ్యులు మండల పరిధిలోని సులానగర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతు మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య సత్యవతి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు కలరు.


.. మొక్కంపాడు ఓనర్ ఆడవి నుంచి బడితెలు తీసుకువస్తుంటే దిగబడాది. లాగిస్తే లేసి పల్టి కొట్టింది. ఆసుపత్రికి తరలిస్తుంటే మార్గ మధ్యలో చనిపోవడం జరిగింది. ఊరికి సమీపంలోని జరిగింది. మూడు కిలోమీటర్ల సమీపంలో జరిగింది.

## జనగర్జన సభను విజయవంతం చేయండి



టేకులపల్లి, ప్రభాతవార్త: ఖమ్మంలో జులై 2న జరిగే జనగర్జన సభను జయప్రదం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ భూక్యా మంగీలాల్ నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూక్య దళ్‌సింగ్‌నాయక్‌లు మాట్లాడారు. 106 రోజులుగా 20నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ విధానాలు, పార్టీ బలోపేతం కోసం 2024లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలకు వివరిస్తూ సీఎల్పీ నేత పీపుల్స్ మార్చ్ చేస్తున్న భట్టి విక్రమార్క పాదయాత్ర ఖమ్మంలో జులై 2న ముగిస్తుందని అన్నారు. ముగింపు సందర్భంగా దేశవ్యాప్తంగా జోడయాత్ర నిర్వహించిన మాజీ అఖిలభారత అధ్యక్షుడు రాహూల్‌గాంధీ, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిలతో పాటు పలువురు హాజరవుతారని అన్నారు. గిరిజనులకు 11లక్షల 50వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో 3లక్షల 50వేల ఎకరాలకు పోడు పట్టాలు అందజేశారన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారన్నారు. కార్యక్రమంలో కామేపల్లి జెడ్పీటీసీ బానోత్ ప్రవీణ్‌నాయక్, రాసమల్ల నరసయ్య, మహిళ మండల అధ్యక్షురాలు ఆకారపు స్వప్న, శ్రీనివాసరావు,సరిలాల్,ప్రసాద్,అర్జున్,ధర్మ పాల్గొన్నారు.

## 20 వ్యవసాయ మోటార్లు వైర్లు దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు





వైరా,జూన్30,ప్రభాతవార్త: వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో 20 వ్యవసాయ మోటార్ల ఫీజులు, స్టాటర్లు వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు తీసుకొని వెళ్లడం పట్ల గ్రామ రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపధ్యంలో గ్రామ సమీపంలోని సుమారు 20 వ్యవసాయ మోటార్ల స్టాటర్లు, ఫీజులు వైర్లు దొంగిలించడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నారు.

## 4న విద్యార్థులకు మండల స్థాయి ఎంపిక

టేకులపల్లి,ప్రభాతవార్త: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ హాకింపేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్‌లో 4వ తరగతి, 5వ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి ఎంపికల కొరకు ఉదయం 10గంటలకు జులై 4న టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడునని మండల విద్యాశాఖ అధికారి రాంసింగ్ శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం చదువుతునన స్కూల్ స్టడీ సర్టిఫికేట్, ఆధార్‌కార్డు జీరాక్స్ ఫోటోస్ రెండు, కులం సర్టిఫికేట్ జీరాక్స్‌లతో హాజరు కావాలని, అడ్మీషన్ నాలుగవ తరగతి కొరకు 2022.2023లో 3వ తరగతి ఉత్తీర్ణులై 1.9.2014 నుండి 31.08.2015 మధ్య పుట్టి ఉండాలని, అడ్మీషన్ 5వ తరగతి కొరకు 2022.2023లో 4వ తరగతి ఉత్తీర్ణులై 1.9.2013 నుండి 31.8.2014 మధ్య పుట్టి ఉండాలన్నారు. వివరాల కొరకు ఏ హెచ్ ఎస్ గంగారం బి. వెంకటేశ్వర్లు (9908601846) , నరేష్ పీఈటి (9951274678) బొమ్మనపల్లి ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## అక్రమ అరెస్టును ఖండించండి

టేకులపల్లి, ప్రభాతవార్త: పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న తరుణంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు బానోత్ ఊక్లాను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని పీవైఎల్ జిల్లా డివిజన్ కార్యదర్శి నోముల భానుచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోడు భూముల పట్టాలు అడిగితే అరెస్టు చేస్తారా.. ఇందుకేనా తెలంగాణ సాధించుకున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలనకునిదర్శనమే ఈ అక్రమ అరెస్టులు అన్నారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని, పోడు భూముల పట్టాలకై ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రాజకీయ కక్షతో జనగర్జన సభను అడ్డుకోవాలని చూస్తున్న ప్రభుత్వం

-మణుగూరు ఆర్టీసీ బస్ డిపో ముందు కాంగ్రెస్ పార్టీ,పొంగులేటి వర్గీయుల ఆందోళన

-సభ విజయవంతమవుతోందని రాష్ట్ర ప్రభుత్వం భయపడుతోంది: మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

<u>మణుగూరు రూరల్,జూన్ 30 ప్రభాతవార్త:</u>

పొంగులేటి ఆధ్వర్యంలో ఖమ్మం వేదికగా జులై 2వ తేదీన కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభ సక్సెస్ అవుతుందని రాజకీయ కక్షతో కావాలనే బస్సులను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం,రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అడ్డుకుంటున్నారని పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆరోపి ంచారు. శుక్రవారం పొంగులేటి వర్గీయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మణుగూరు బస్‌డిపో ముందు బైటాయించి జనగర్జన సభకు బస్సులను కేటాయించాలని నిరసన,ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ.. ఖమ్మం భారీ బహిరంగ సభకు రాహుల్‌గా ంధీ, టిపిసిసి రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రానున్న నేపథ్యంలో జనాలను తరలించేందుకు ముందస్తుగానే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి..డీడీలు,చలానాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్టీసీ అధికారులు,ప్రభుత్వ ఒత్తిడికి బస్సులు ఇవ్వకుండా సాకులు చెపుతున్నారన్నారు. అసలే ఆర్టీసీ రవాణా శాఖమంత్రి వలన నష్టలో నడుస్తుందని నష్ట నివారణ చర్యలో అధికారులకు చిత్తశుద్ధి లేదన్నారు. ఆర్టీసీ బిఆర్ఎస్ పార్టీ సొత్తు కాదని..



ప్రజల సంస్థ అన్నారు. బిఆర్ఎస్ నిర్వహించే సభలకు మాత్రం ఎన్ని బస్సులైనా ఇస్తున్నారని.ప్రతిపక్ష పార్టీలు నిర్వహించే సభలకు బస్సులను ఇవ్వకపోవడం ముమ్మాటికి ప్రభుత్వ కుట్ర అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాహుల్‌గాంధీ సమక్షంలో జనగర్జన సభలో కాంగ్రెస్ పార్టీలో చేరుతుండటంతో కాంగ్రెస్ ప్రభంజనాన్ని,పొంగులేటి అభిమాన జనసంద్రాన్ని చూసి బిఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఎవరు ఎన్నికుట్రలు చేసిన ఖమ్మం బహిరంగసభను పినపాక నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలతో పాల్గొని సభను విజయవంతం చేస్తామన్నారు. అదేవిధంగా పొంగులేటి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటామన్నారు. ఇది ఇలా ఉంటే



మణుగూరు డిపో ముందు నిరసన తెలుపుతున్న మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు,పోలీసులకు మధ్య కొంత సేపు తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. వెంటనే నిరసన కార్యక్రమాన్ని నిలిపి డిపో ముందు ను ండి వెళ్లిపోవాలని మణుగూరు పోలీసులు సిఐ.ముత్యం రమేష్ తెలిపారు. బస్ డిపో మేనేజర్ పిర్యాదు మేరకు నిరసన తెలిపిన 15మందిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. డిపో మేనేజర్‌కు పాయం వినతిపత్రం అందజేశారు. కెవిరావు,చింతల కృష్ణ,సురేష్,కాటిబోయిన నాగేశ్వరరావు,గురజాల గోపి,పిరినాకి నవీన్,నూరుద్దీన్,సాంబ,పాల్వంచ రాములు,జీ నాగేశ్వరరావు,తరుణ్‌రెడ్డి, వెంకటరావుగౌడ్,రామారావు,హరిశంకర్,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జన సభకు కాంగ్రెస్‌శ్రేణులు భారీగా తరలిరావాలి

<u>అశ్వాపురం,జూన్30,ప్రభాతవార్త.</u>

జులై 2న ఖమ్మంలో నిర్వహించే తెలంగాణ జనగర్జన సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాలమేరకు శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఒరుగంటి,పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జనగర్జన సభకు ఎఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ హాజరవుతున్నారని,ఆయన చేపట్టిన భారత్‌జోడో యాత్రకు సంఘీభావంగా సీఎల్పీ లీడర్,మధిర శాసనసభ్యులు భట్టివిక్రమార్క ఆదిలాబాద్ నుండి ఖమ్మంవరకు 1350కిలోమీటర్లు పీపుల్స్ మార్చ్ ముగింపు సందర్భంగా రాహుల్‌గాంధీ భట్టిని సన్మానించను న్నారని,సభలో ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని తెలిపారు. మండలంలోని 24గ్రామపంచాయతీలలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో హాజరై జనగర్జనసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ,బట్టీలగుంపు సర్పంచ్ బట్టా



సత్యనారాయణ,పార్టీ నాయకులు కొండాబత్తుల ఉపేందర్,గుత్తికొండ పాములు,కాకా రాములు, బచ్చు వెంకటరమణ,మచ్చా నర్సింహారావు, యూత్ అధ్యక్షులు బొల్లినేని సురేష్,కొమిరెల్లి సంజీవరెడ్డి,నల్లపాటి సత్యనారాయణ,చలమల్ల కంట్లమయ్య,చాపా ముత్తయ్య,గుర్రం చెన్నయ్య,చింతా రవి,వెంకటేశ్వర్లు,పాయం నర్సింహారావు,మహిళా అధ్యక్షురాలు పొడుతూరి పద్మ,లక్ష్మణ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్



<u>అశ్వాపురం,జూన్30,ప్రభాతవార్త.</u>

భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ (నా బూత్ శక్తివంతమైనది)కార ్యక్రమాన్ని శుక్రవారం మండలకమిటి ఆధ్వర్యంలో మొండికుంట,మల్లెలమడుగు, తుమ్మలచెరువు, వెంకటాపురం బూత్‌ల అధ్యక్షులు,కమిటిసభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ నుండి అడబాల శివ హాజరై బూత్‌లలో పార్టీ పతిష్టత,బూత్‌లలో జరిగే కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార ్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య,మండల ప్రధాన కార్యదర్శి సున్నం సారయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు,మన్‌కీ బాత్ ప్రముఖ్ బలబద్ర రామకృష్ణ,బూత్ అధ్యక్షులు పసునూరి సురేష్,తోకల దేవన్‌కుమార్, టంగుటూరి సత్యనారాయణ,కొండాబత్తుల మార్కండేయులు,గొగ్గల బాబు,చల్లంగి రాము,కొండాబత్తుల రాజు

## జనగర్జన సభను విజయవంతం చేయండి : పాయం



<u>పినపాక,జూన్30,ప్రభాతవార్త.</u>

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జులై 2న ఖమ్మంలో నిర్వహించే తెలంగాణ జనగర్జన సభను కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,శీనన్న అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.శుక్రవారం ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్డులోని జివిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభకు ఎఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ,ఎఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని,వారి సమక్షంలో శీనన్న,తనతోపాటు అనేకమంది కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నామని తెలిపారు. సభను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అనేకరకాల ఆటంకాలు సృష్టిస్తోందని, ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్ నియంతృత్వధోరణి అవలంభిస్తున్నారని,ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా సభ లక్షలాదిమందితో విజయవ ంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఉడుముల లక్ష్మారెడ్డి,పేరం వెంకటేశ్వర్లు,కస్తూరి లింగయ్య,ఉడుముల రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కొమరం రాములు,మద్దెల సమ్మయ్య,సాంబయ్య,శ్రీను పాల్గొన్నారు.




## పచ్చదనంతోనే మంచి ఆరోగ్యం

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్



<u>మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:</u>

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా స్వచ్ఛతా పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గనులు, డిపార్టుమెంట్‌ల్లో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేదం, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విరివిగా మొక్కలు నాటాలని, పచ్చదనంతోనే మంచి ఆరోగ్యమని అన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ పాటు పడాలన్నారు.అనంతరం అందరితో కలిసి మొక్కలు నాటారు. తొలుత సింగరేణి హైస్కూల్ విద్యార్థులు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిర్లాపురం గ్రామంలో మొక్కలు పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి డీజీఎం (పర్సనల్) సలగల రమేష్, డి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, కె.వెంకట్రావ్, జే. శ్రీనివాసరావు, అనురాధ, రాజేశ్వరరావు, భాస్కర్, బాబుల్ రాజు, టీబీజీకేఎస్ నాయకులు వి.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 30:</u>

ఈ నెల 1న పినపాక నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సమావేశాన్ని ఉదయం 9 గంటలకు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ సోషల్‌మీడియా నియోజకవర్గం అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారని, అన్ని మండలాల్లోని అధ్యక్షులు, ముఖ్యమైన సోషల్ మీడియా వారియర్స్ అధిక సంఖ్యంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయండి.



<u>మణుగూరు రూరల్,జూన్ 30 ప్రభాతవార్త:</u>

ఖమ్మం వేదికగా జూలై 2వ తేదిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగర్జన భారీ బహిరంగసభకు రాహుల్‌గాంధీ రానున్న సందర్భంగా మణుగూరు మండలం నుండి ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని మణుగూరు మండల కాంగ్రెస్ నేత గురజాల గోపి పిలుపు నిచ్చారు. శుక్రవారం మణుగూరు పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభంజనాన్ని చూసి సభ సక్సెస్ అవుతుందని బిఆర్ఎస్ పార్టీ భయపడి బస్సులను ఇవ్వడం లేదన్నారు. ఎవరు అడ్డు వచ్చిన ప్రజాభిమానాన్ని ఎవరు అపలేరని,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హజరై ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు నూరుద్దీన్,సతీష్ రాజా,కిరణ్‌మోషన్,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్4 అభ్యర్థులకు నిబంధనల సూచనలివే

## -మధిరలో నేటి గ్రూప్4 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మధిర,జూన్30ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించనున్న గ్రూప్-4 పరిక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేసారు. ప్రధానంగా అభ్యర్థులకు సంబందించి టిఎస్‌పిఎస్‌సి మార్గదర్శకపు నిబంధనలను వెల్లడించింది.

- నిర్ణీత సమాయానికి ముందుగానే పరిక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంది.
- ఉదయం 9.45నిల తరువాత, మధ్యాహ్నం 2.15నిల తరువాత అభ్యర్థులను పరిక్ష హాల్‌లోకి అనుమతించరు.
- అలాగే హాల్‌టికెట్,ఐడికార్డ్,బ్లులేదా బ్లాక్ బాల్‌పెన్నులు మినహా మరేమితీసుకురాకూడదు,
- పరిక్షప్యాడ్‌లు, బ్యాగ్‌లకు, ఏరకమైన వాచ్‌లకు అనుమతిలేదు,
- అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించి పరిక్షకు హాజరుకావాలి,పరిక్ష రెండు పూటలు ఉంటుంది
- కావున అభ్యర్థులు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లను ముందుగానే చేసుకుని రావాల్సి ఉంటుంది.
- ఓఎంఆర్ నింపునప్పుడు శ్రద్దతో బంబ్లింగ్ చేయాలి,
- ఎట్టి పరిస్థితుల్లో వైట్‌ఫ్లూయడ్ వాడితే ఆ ఓఎంఆర్ వాలిడిటి కోల్పోతుంది.
- ఉదయం పరిక్ష అయిన తరువాత వెంటనే బయటకు వెళ్ళకుండా ప్రతి అభ్యర్థి తంబ్ ఇంప్రెషన్(ఎడమచేతి బొటనవేలిముద్ర)ను వేసిన తరువాత మాత్రమే బయటకు వెళ్ళాలి.
- హాల్‌టికెట్ పై ఫొటో లేనివారు గెజిటెడ్ అధికారి సంతకంతో కూడిన మూడు ఫొటోలను తప్పనిసరిగా తీసుకుని రావాల్సి ఉంటుంది.



**మధిరలో 3,305 మంది అభ్యర్థులు 13సెంటర్లు :**

శనివారం జరుగనున్న గ్రూప్-4పరిక్షకు గాను మధిర నియోజకవర్గ కేంద్రం పరిధిలో 3305మంది పరిక్షకు హాజరుకానున్నారు. వీరికిగాను 13పరిక్షా కేంద్రాలను ఏర్పాటుచేసారు. ఈమేరకు ఎంఇవో వై.ప్రభాకర్ వివరాల మేరకు, మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 240మంది, ఆత్కూర్‌గ్రామంలో ఉన్న శ్రీనిధి హైస్కూల్‌లో312మంది, జిలుగుమాడు గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240మంది, మధిర పట్టణంలోని టివిఎం హైస్కూల్‌లో 216మంది, హరిజనవాడ హైస్కూల్‌లో 192, సీప్స్‌నందు 192, మిలీనియం టాలెంట్‌హైస్కూల్‌లో 240మంది, భరత్ ఈ-టెక్నోస్కూల్‌లో 288మంది, ఠాగూర్‌హైస్కూల్‌లో 240, శీలంపుల్లారెడ్డి డిగ్రీకళాశాలలో 336, నారాయణబెస్ట్‌ఫౌండేషన్ హైస్కూల్‌లో 360, శ్రీచైతన్యస్కూల్‌లో 240మంది, సెయింట్‌ఫ్రాన్సిస్ హైస్కూల్‌లో 408మంది పరిక్షలకు హాజరుకానున్నారు. ఇందుకోసం పరిక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేయడం జరిగిందని ఎంఇవో తెలిపారు.

**పరిక్షకేంద్రాల వద్ద 144సెక్షన్ :** ప్రతి పరిక్షా కేంద్రం వద్ద 144సెక్షన్‌ను అమలుచేస్తున్నట్లు మధిర సిఐ ఒడ్డేపల్లిమురళి తెలిపారు. జిల్లా నలుమూల నుండి పరిక్షా కేంద్రాల వద్దకు చేరుకునే అభ్యర్థులకు తగిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా పోలీస్‌శాఖ సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థలకు చెందిన వారి సహాయసహకారాలతో బస్టాండ్,రైల్వేస్టేషన్,తో పాటు పలు కూడళ్ళలో హెల్పింగ్ సెంటర్‌లను ఏర్పాటుచేసేందుకు చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు.




## 'జనగర్జన'కు బస్‌లు కేటాయించాలని ధర్నా

### -డిపో ఎదుట 'శ్రీనన్న' అనుచరుల నిరసన



మధిర,జూన్30ప్రభాతవార్త

జూలై2న ఖమ్మంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనగర్జన బహిరంగసభకు ఆర్టీసిబస్‌లను కేటాయించకపోవడంపై నిరసన వ్యక్తంచేస్తూ మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డి అనుచర నాయకులు శుక్రవారం మధిర ఆర్టీసి డిపో ఎదుటనిరసనతో ధర్నా చేసారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇంఛార్జ్ డా.కోట రాంబాబు, ముఖ్యనాయకులు వేమిరెడ్డిలక్ష్మారెడ్డి,యన్నంకోటేశ్వరరావు,దేవిశెట్టిరంగారావు తదితరులు మాట్లాడుతూ అధికారపార్టీ అధికారహోదాలో బిఆర్ఎస్‌పార్టీ నిర్వహించిన సభలకు ఆర్టీసి బస్‌లను,ప్రయివేటు స్కూల్‌ల బస్‌లు, లారీలు విరివిగా అధికారులకు హుకూం జారీ చేసి వాడుకున్నదని, ప్రతిపక్షపార్టీ నిర్వహిస్తున్న జనగర్జనసభకు నిబంధనల మేరకు బస్‌లను కేటాయించాలని కోరితే నిరాకరించడం బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశపోకడలకు నిదర్శనమన్నారు. ఈవిధాన నిర్ణయాన్ని విరమించుకుని తక్షణమే తమకు 50బస్‌లను కేటాయించాలని, లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. ఈమేరకు వినతిపత్రాన్ని డిపో మేనేజన్ ఎస్.దేవదానంకు అందచేసారు. ఈకార్యక్రమంలో పొంగులేటిశ్రీనివాసరెడ్డి అనుచర నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ఇడి బల్బ్‌ల పంపిణీ

మధిరటౌన్,జూన్30ప్రభాతవార్త



ప్రభుత్వం సబ్సిడీపై విద్యుత్ గృహావినియోగదారులకు అందచేస్తున్న ఎల్ఇడి బల్బ్‌ల పంపిణీని శుక్రవారం మధిర ఎడిఇ అనురాధ ప్రారంభించారు. పట్టణంలోని విద్యుత్ ఇఆర్‌వో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కౌంటర్‌లో వినియోగదారులు గడిచిన 3నెలలకు సంబందించిన ఏదేని ఒక బిల్‌ను తీసుకుని వచ్చి12వాల్ట్స్ బల్బ్‌లు 4,7వాల్ట్స్ 1బల్బ్‌ను రూ.125 చెల్లించి మూడు ఏళ్ళ వారంటీతో పొందవచ్చునని తెలిపారు. 60,100వాల్ట్స్‌ల ఎర్రబల్బ్‌లను కౌంటర్‌లో ఇవ్వడం ద్వారా ఒక్కోదానికి రూ.10లను తిరిగి పొందవచ్చునని తెలిపారు. ఉ.9.30గం.నుండి సాయంత్రం 4.30గం.వరకు కౌంటర్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని,వినియోగదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎడిఇ కోరారు.

## సబ్ ఇన్‌స్పెక్టర్ సాయికుమార్‌ను కలిసిన బీపీ నాయక్

బోనకల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బీజేపీ నేత బీపీ నాయక్, కొత్తగా బోనకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బండారు సాయికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి పూలమొక్కను బహుకరించి, శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ఇరువురు ఇష్టాగోష్టిగా పలు అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో బీపీ నాయక్ టీం సభ్యులు భూక్యా రమేష్ నాయక్, బాదావత్ సూర్యనాయక్, ముక్కాల కిషోర్, మరీదు మల్లేష్, భూక్య గోపి, గుగులోత్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ వెంటనే పూర్తి చేయాలి



ఎర్రుపాలెం ప్రభాతవార్త:

ఎర్రుపాలెం మండలం జెడ్పి హెచ్ఎస్ మీనవోలు నందు టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల ఆఫీస్ బేరర్స్ సమావేశం మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన బదిలీల ప్రమోషన్ షెడ్యూల్‌ను వెంటనే కోర్టులో వేకేట్ చేయించి నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీ పోస్టులో తక్షణమే విద్యా వాలంటరీ నియమించి వెంటనే డిఎస్సీని ప్రకటించాలని, అలానే పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ డైరెక్టుగా నియమించి వారికి జీతాలు ఇచ్చి పాఠశాల పారిశుధ్య కార్యక్రమంను పగడ్బందీగా అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, అలానే మన ఊరు మనబడి మన బస్తికి ఎంపికైన పాఠశాలలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, కొన్ని పాఠశాలలో వర్క్ పూర్తి అయినప్పటికి వాటికి రంగులు గాని, బెంచీలు గాని ప్రభుత్వం ఇంకా సప్లై చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజు, జెడ్పిహెచ్ఎస్ మీనవోలు పాఠశాల హెచ్ఎం షాబిరా బేగం, మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి లంక నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అజయ్‌కుమార్, నంద్రు టి.వెంకటకృష్ణ, ఎం.నాగేశ్వరరావు, జి.శ్రీనివాస్, డి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

గార్ల, జూన్30 ప్రభాతవార్త:

మండలంలో నిర్మించతలపెట్టిన సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణపనులలో భూములను కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఎంపిపికి సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఐటి పురపాలక శాఖమంత్రి కెటిఆర్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రాలను అందించడానికి వెళ్ళిన సిపిఎం, రైతుసంఘాల, పలుసంఘాల నాయకులను అరెస్ట్‌చేసి నిర్భందించడం అప్రజాస్వామిక చర్య అన్నారు.

## జనగర్జన సభను విజయవంతం చేయాలి



కురవి, జూన్30, ప్రభాతవార్త

ఖమ్మంలోని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జూలై 2న జరిగే తెలంగాణ జనగర్జనను విజయవంతం చేయాలని కురవి పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ జాటోత్ రాంచంద్రునాయక్‌ల ఆదేశాల మేరకు కురవి నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ మండల అధ్యక్షుడు చిన్నం గణేష్, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, స్కూల్ చైర్మన్ లక్ష్మయ్య, తులస్య, ఆనందం, బాలాజీనాయక్, దైద వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత పోస్టాఫిస్‌లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు

కురవి, జూన్30, ప్రభాతవార్త



మండలంలోని మొద్గులగూడెం గ్రామంలో తఫాలశాఖ కార్యాలయంలో ఆధార్ ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేయనున్నట్లు శాఖ ఎఎస్‌పి ఎల్.సైదానాయక్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆధార్ శిబిరంలో పెరు, చిరునామ, పుట్టినతేది, లింగం, చరవాణి నెంబర్, ఫొటోమార్పిడి, నూతన ఆధార్‌కార్డు తదితర సేవలు పొందవచ్చన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసం అనిల్, పరమేశ్వర్, డిఎస్ కిషన్, యాకుబ్, వినోద్‌కుమార్, సుధాకర్, ప్రశాంత్, తపాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్న ఎస్సై

చంద్రుగొండ, జూన్ 30 - ప్రభాతవార్త:



సీలేరు నుంచి ఆంధ్రాకు గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు కేజీల గంజాయితో పట్టుబడానదరు. బస్సులో ప్రయాణిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని మొత్తం ఐదు కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు, రవాణాకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను సీజ్‌చేసినట్లు ఎస్సై విజయలక్ష్మీ తెలిపారు.

## మండలానికి 52 పాస్ పుస్తకాలు

చుంచుపల్లి, జూన్ 30 - ప్రభాతవార్త:



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోడు భూముదారుల పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం పాల్వంచలోని సుగుణ గార్డెన్సలో జరిగింది. రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్‌ల చేతుల మీదుగా రైతులు పట్టాలు అందుకున్నారు. అయితే చుంచుపల్లి మండలానికి సంబంధించి 52 పాస్ పుస్తకాలు మంజూరు కాగా వాటిలో పెనగడపకు 43, ధన్‌బాద్ పంచాయతీలో 9 మందికి ఈ పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సర్పంచ్‌లు కళావతి, బానోత్ రాందాస్, ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు హనుమంతు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కమిషనర్ ఫర్ ఎస్టీ అనంత్‌నాయక్‌ను కలిసిన డైరెక్టర్ (పా)

కొత్తగూడెం, జూన్ 30 - ప్రభాతవార్త:

నేషనల్ కమిషనర్ ఫర్ ఎస్టీ అనంత్‌నాయక్‌ను న్యూ ఢిల్లీలో సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం మర్యాద పూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. సింగరేణిలో గిరిజన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ కే.బసవయ్య, ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చిన చైర్‌పర్సన్

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 30 - ప్రభాతవార్త:



జిల్లాలో పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.

# ప్రజలు చైతన్యవంతులై ఓట్లు వేయాలి

### ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి
### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

సుజాతనగర్, జూన్ 30 - ప్రభాతవార్త:



ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల సమయంలో ఓటర్లు తమ విలువైన ఓటు హక్కును అమ్ముకోవం మంచి సంప్రదాయం కాదని, ప్రజలను నమ్ముకొని ప్రజా జీవితంలో ఉంపెడ నాయకులను గెలిపించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సింగభూపాలెం గ్రామంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. 20 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ బెదిరింపులు, నిర్బంధాలు, అరెస్టులను సైతం లెక్క చేయకుండా ప్రతిపక్షంలో ఉంటూ పోరాటాలు చేశానని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను మరీ ముఖ్యంగా ఓటర్లను కేవలం డబ్బుతో కొనుగోలు చేసుకోవచ్చని చూస్తున్నారని, ఇది మంచి సంప్రదాయం కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉందని, అది బజారులో అమ్మడు పోయేది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్, సాయి, నాగుల రవికుమార్, కాకటి బాబు, గుగులోత్ రాహుల్, మురళి పాల్గొన్నారు.

## మనువాద ఫాసిస్టు కార్పోరేట్ విధానాలను తిప్పికొట్టాలి

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 30 - ప్రభాతవార్త:



దేశంలో సామాజిక న్యాయం సాధించడం కోసం ఎన్నో లక్షల మంది జాతీయోద్యమ నాయకులు తమ ధన, మాన, ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న స్వతంత్ర భారతదేశంలోనేడు మనువాదం, మతవాదం మన దేశ అభివృద్ధికి ఆటంకంగా తయారైనందున మనువాద ఫాసిస్టు కార్పోరేట్ విధానాలను ఎదుర్కొని వాటిని తిప్పికొట్టాలని భారత బచావో నేషనల్ కౌన్సిల్ రాష్ట్ర నాయకుడు మల్లెల రామనాథం కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కోటంరాజు, వైస్‌చైర్మన్‌గా జేబీ శౌరి, బిక్కులాల్, కొల్లు నాగేశ్వరరావు, హమీద్, కాకెళ్లి సైమన్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ గౌస్, సహాయ కార్యదర్శులుగా కూసపాటి శ్రీనివాస్, సుగుణారావు, రాజశేఖర్‌లతో పాటు పలువురిని ఎన్నుకున్నారు.

## అర్హులైన పేదలందరికీ పోడు పట్టాలు ఇవ్వాలి

చంద్రుగొండ, జూన్ 30 - ప్రభాతవార్త:




అర్హులైన పేదలందరికీ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఎం చంద్రుగొండ మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి మాట్లాడుతూ... పోడు భూమిని అంటుపెట్టుకొని వ్యవసాయం కొనసాగిస్తూ జీవనం చేస్తున్న పోడు గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, పోడు తాలూకా సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, పెద్దిని వేణు, రాయి రాజా, తిరుమలరావు, చల్ల కృష్ణయ్య, గోపాల్, భూపాల్, తిరుపతయ్యలు పాల్గొన్నారు.

## అతి తక్కువ ఖర్చుతో ఫారిన్‌కు పార్సిల్ పంపే సేవలు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 30 - ప్రభాతవార్త:



కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్‌లో శుక్రవారం నుంచి ఫారిన్‌కు పంపే పోస్టుల కోసం కొత్తగా డాక్ ఘర్ నిర్యత్ కేంద్రం పేరుతో అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఫారిన్‌కు పార్సిల్ పంపే సేవలు అందుబాటులోకి వచ్చాయని కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్ పోస్టు మాస్టర్ సంతోష్ తెలిపారు. కొత్తగూడెం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు పోస్టు మాస్టర్‌ను సంప్రదించాలని కోరారు.

## త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు పంపిణీ చేస్తాం

కొత్తగూడెం, జూన్ 30 - ప్రభాతవార్త:



త్వరలోనే కొత్తగూడెం జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు హామీ ఇచ్చారు. టీయూడబ్ల్యుజే టీజేఎఫ్ అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేఖరులు శుక్రవారం జిల్లాకు వచ్చిన మంత్రిని కలిశారు. భద్రాద్రి జిల్లాలో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి వినతి పత్రాన్ని మంత్రికి అందించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ సభ్యులు చంద్ర నరసింహారావు, టీన్యూస్ ఉమ్మడి జిల్లాల బ్యూరో వెన్నబోయిన సాంబశివరావు, టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, నరసింహారావు, చిన్నపత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు చెంగబోయిన సైదులు, కృష్ణంరాజు, ప్రభాకర్‌రెడ్డి, కనుకు రమేష్, కెరటం శ్యాం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన వారికి సన్మానం

కొత్తగూడెం, జూన్ 30 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్‌సీహెచ్‌పీలో కల్యాణం వెంకటాచలం పదవీ విరమణ సందర్భంగా ఆర్‌సీహెచ్‌పీ హెచ్‌వోడీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సన్మానించారు. శాలువ కప్పి సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, అజ్మీరా శ్రీనివాస్, జర్పుల లింగ, ఎస్‌కే గౌస్, బిక్షపతి, రాములు, కుమారస్వామి, మొగిలిపాక రవి, డీఎల్ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి,30జూన్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రం మాల్ పట్టణ కేంద్రంల శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ వేదికగా చైర్మన్ పగడాల ముత్తు పుట్టినరోజు సందర్భంగా కర్మన్ ఘట్ జీవన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణిచేయడంతో పాటు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు,పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

త్రిపురారం,30జూన్,ప్రభాతవార్త:



మండలంలోని అల్వాల్ పాడు గ్రామానికి చెందిన బొల్లిగొర్ల వెంకన్న హత్యకు గురికావడంతో శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించాలను ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.అనంతరం ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సర్పంచులు చెవుల రామయ్య,జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి,కేశ శంకర్,నాయకులు గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, పోషబోయిన సైదులు యాదవ్ రాయనబోయిన వెంకన్న,శీలం వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, సత్యనారాయణ,మట్టయ్య, శంకర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ నాయకుల పరామర్శ:**

మృతుడు బొల్లిగొర్ల వెంకన్న కుటుంబాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

హాలియా, ప్రభాతవార్త. జూన్ 30:



హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన తిరుమలగిరి(సాగర్) మండలం బోయగూడెం గ్రామానికి చెందిన వర్కాల రవీందర్‌రెడ్డి కుమారులు గుణశేఖర్‌రెడ్డి, హేమంత్‌రెడ్డిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులను అయన అశీర్వదించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, బసిరెడ్డిపల్లి సర్పంచ్ నరాల కొండయ్య, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, పట్టణ బీఅర్ఎస్ నాయకులు కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ డైరెక్టర్ అవుల సైదులు, ముస్లీం మైనార్టీ నాయకులు అంజాద్‌ఖాన్, బోయగూడెం గ్రామ రైతుబంధు సమితి కోఅర్డినేటర్ కూన్‌రెడ్డి లింగారెడ్డి, మాలే సత్యంరెడ్డి, మదారిగూడెం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బురుగు సైదులు, బీమ్లానాయకట్, రమేష్, మండలి శ్రీనివాస్‌యాదవ్, పొదిల మల్లయ్యయాదవ్, చల్లా మురళియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి వివిధ ఉద్యోగులు పదవీ విరమణ





భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆస్థాన విధ్వాన్సులుగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు, డోలు విధ్వాన్సులు, నాదస్వరం విధ్వంసులు మౌలాన సాహెబ్, ఆలయ ముఖ్య అర్చక స్వామి ఏ.చెన్నకృష్ణమాచార్యులు శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అతిధి మర్యాదలతో దేవస్థాన అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం శ్రీలక్ష్మీతాయారు అమ్మవారి దర్శనం, వేదపండితులతో వేదాశీర్వచనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవీ, ఆలయ అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జిగా వద్దిరాజు

కొత్తగూడెం, జూన్ 30 - ప్రభాతవార్త:

నియోజకవర్గ ఇంచార్జిలను సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నియమించినట్లు ప్రకటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అన్ని కార్యకలాపాలను వద్దిరాజు రవిచంద్ర పర్యవేక్షించనున్నారు.

## ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి,30జూన్,ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రం మాల్ పట్టణ కేంద్రంల శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ వేదికగా చైర్మన్ పగడాల ముత్తు పుట్టినరోజు సందర్భంగా కర్మన్ ఘట్ జీవన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణిచేయడంతో పాటు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు,పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

చండూరు,30జూన్,ప్రభాతవార్త:



మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, బకాయిలో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని చండూరు సిఐటియు మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర పిలుపుమేరకు శుక్రవారం చండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు బకాయిలో ఉన్న 10నెలల ఏరియర్స్, రెండు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిదంగా మేడే సందర్భంగా పెంచిన వెయ్యిరూపాయల వేతనం కూడా ఇవ్వలేదని అన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐటియు కమిటి అధ్యక్షులు అనపర్తి చిన్న వెంకన్న, సిఐటియు కార్యదర్శి కత్తుల సైదులు,కోశాధికారి బీపంగి నాగరాజు,ఉపాధ్యక్షులు నలగంటి లింగస్వామి, అనప్తి దానయ్య,బుష్నాక కృష్ణయ్య,అనపర్తి పెద్ద అంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్‌గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయండి

చంద్రుగొండ, జూన్ 30 - ప్రభాతవార్త:



ఖమ్మంలో జరిగే రాహుల్‌గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలని చంద్రుగొండ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాలో నుంచి వేలాది మంది బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని, రాహుల్‌గాంధీ సమక్షంలో ఈ బహిరంగ సభ వేదికగా చేరికలు ఉంటాయని, 250 వాహనాల్లో మండలం నుంచి తరలి వెళ్తున్నట్లు చెప్పారు. చంద్రుగొండ నుంచి టీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బొజ్జ, గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చంద్రరావు, సీనియర్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారేపల్లి శేఖర్‌తో పాటు ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ సత్యంతో పాటు మరికొందరు ప్రజా ప్రతినిధులు పార్టీలో చేరనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలు, నల్లమోతు రమణారావు, బిక్షమయ్య, గోవిందరెడ్డి, కేశబోయిన నరసింహారావు, సురేష్, అప్పారావు, అంతటి రామకృష్ణ, పద్దం వినోద్‌లు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలకు ఆక్సిజన్, కన్సన్‌ట్రేటర్‌లు వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రథం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వారి సహకారంతో దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం, దుమ్ముగూడెం పీహెచ్‌సీలకు ఆక్సిజన్, కన్సన్‌ట్రేటర్‌లను శుక్రవారం అందించారు. ఫౌండేషన్ ప్రతినిధులు అనూషరెడ్డి, స్వర్ణదేవిలు పీహెచ్‌సీలలోని వైద్యసిబ్బందికి ఆక్సిజన్, కన్సన్‌ట్రేటర్‌లను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పీహెచ్‌సీలోకి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం, దుమ్ముగూడెం వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ గురుకుల విద్యాలయాలలో ఉపాధ్యాయులకై దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటీడీఏ పీఓ గౌతమ్ పోట్రూ**

భద్రాచలం ప్రభాతవార్త:



2023-24 విద్యా సంవత్సరమునకుగాను ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు బోధన సిబ్బంది(పార్ట్ టైం ఫ్యాకల్టీ) కొరకు అర్హులైన గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుచున్నట్టు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఒక ప్రకటనో తెలిపారు. బోధనా సిబ్బంది నియామకం పొందగోరు అభ్యర్థులు డిగ్రీ/ పీజీ నందు 55 శాతం మార్కులతో పాటు ఏదైనా యూనివర్సిటీ నుండి బీఈడీ పూర్తి చేసి ఉండాలని, అలాగే టెట్ పాస్ అయి ఉండాలన్నారు. అట్టి అర్హతలు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలుపుతూ ఖమ్మం రీజియన్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గల ఖాళీలు జేఎల్ ఆంగ్లం 1, జేఎల్ గణితం 2, జెఎల్ భౌతిక శాస్త్రం 1, జేఎల్ జంతు శాస్త్రం 2, పిజిటి తెలుగు 1, పిజిటి ఆంగ్లం 1, పిజిటి భౌతిక శాస్త్రం 2, పిజిటి జీవశాస్త్రం 2, టిజిటి జీవశాస్త్రం, టీజీటీ హిందీ 1, కలిపి 14 సీట్లు కలవని ఆయన అన్నారు. కావున అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నకలు విద్యార్హతల ధ్రువ పత్రములతో జూలై 2 ఉదయం 10 గంటల నుండి జూలై 7 సాయంత్రం 5 గంటల వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయము(గురుకులం) ఐటీడీఏ భద్రాచలం నందు కార్యాలయ పని దినాలలో మాత్రమే సమర్పించాలని, దరఖాస్తు ఫారం ఖరీదు రూపాయలు రూ.100 చెల్లించాలని, అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులు ఆధారంగా, డెమో ద్వారా మాత్రమే ఎంపిక చేయబడనని తెలియజేస్తూ పైన చూపిన ఖాళీల సంఖ్యను తగ్గించుట పెంచుటకు, ప్రకటన పూర్తిగా రద్దు పరచుటకు ప్రాజెక్ట్ అధికారికి పూర్తి అధికారం కలదని, మహిళా విద్యాలయంలో మహిళలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును అని, మరిన్ని వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9550730261,9949723291 లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన సూచించారు.



## మంత్రికి ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

కొత్తగూడెం, జూన్ 30 - ప్రభాతవార్త:

పోడు పట్టాలు పంపినీకి కొత్తగూడెం కలెక్టరేట్‌కు విచ్చేసిన ఆర్థికశాఖా మంత్రి, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి టి.హరీష్‌రావు, రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులకు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కలెక్టరేట్ నుంచి పాత పాల్వంచలోని సుగుణ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీగా తరలి వచ్చి మంత్రులకు స్వాగతం పలికి వారిని తోడ్కొని వచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డులు కాదు .. మల్టీపర్పస్ రేషన్ కార్డులు ఇవ్వాలి

**-టీడీపీ డిమాండ్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చౌకదుకాణాల ద్వారా ఇచ్చే బియ్యం కోసం డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని వారి స్థానంలో మల్టీపర్పస్ రేషన్ కార్డులు అందించాలని దుమ్ముగూడెం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కొమరం దామోదర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపల్లి గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. కేవలం బియ్యం కోసం కాకుండా నిత్యావసర సరుకులను, చౌకదుకాణాల ద్వారా పేద ప్రజలకు అందించాలని, పప్పు ధాన్యాలు, పోషక ఆహార పదార్థాలు ఉల్లిపాయలు, మంచినూనె తదితర నిత్యావసర సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు చౌకగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి ప్రసాద్, వర్సా లక్ష్మయ్య, సోందె వీరస్వామి, తాటి శ్రీరాములు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజేపీ నేతల విస్తృతప్రచారం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర పార్టీ నియమించిన స్వల్ప కాలిక విస్తరిక్ పి.వి రాఘవల్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ 140, 141, 142 బూత్ స్థాయి సమీక్ష సమేశం జరిగింది. పోలింగ్ బూత్‌లో 11 మందితో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మహాజన సంపర్క్‌లో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమం చాకల బజార్, బోనాల వారి వీధి నందు కరపత్రములను స్టిక్కర్లను ఇచ్చి 9090902024 నెంబర్లకు మిస్ట్ కాల్ ఇచ్చి ప్రధానమంత్రికి మద్దతు తెలుపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సత్యనారాయణ, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ మునుగు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కోటేశ్వరి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, ప్రదాన కార్యదర్శి ఓ.సాయి పాల్గొన్నారు.

## ప్రజాపోరాటాల ఫలితమే తునికాకు బోనస్,పోడు పట్టాల పంపిణీ



**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్రంలో తునికాకు కార్మికులకు బోనస్ విడుదల, పోడు సాగుదారులకు పట్టాలు పంపిణీ ఎర్రజెండా ప్రజా పోరాటాల ఫలితమేనని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ అన్నారు. దుమ్ముగూడెం గ్రామంలో రెండు రోజులు పాటు జరిగే చర్ల, దుమ్ముగూడెం మండలాల సీపీయం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలుత సీపీయం పార్టీ జెండాను ఆ పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్ ఆవిష్కరించగా శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్‌గా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ వ్యవహారించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిధిగా బండారు రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ .. సీపీయం పార్టీ ఆధ్వర్యంలో తునికాకు కార్మికులకు బోనస్ డబ్బులు విడుదల అయ్యేలా, అనేక పోరాటాలు చేసిందని, అటవీ శాఖ అరణ్యభవనం వద్ద సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారాన్ని సేకరించి న్యాయ స్థానాలను ఆశ్రయించడం జరిగిందని, నిత్యం అటవీ శాఖ అధికారులపై, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సుమారు రూ.600 కోట్లల తునికాకు బోనస్ డబ్బులను ప్రభుత్వం విడుదల చేయడంలో సీపీయం పార్టీ కీలక పాత్ర పోషించిందనే అన్నారు. అటవీ హక్కుల చట్టం అమలు చేసే ప్రసక్తి లేదని, ముఖ్యమంత్రి ఎద్దేవా చేసిన సంఘటనను ఆయన గుర్తుచేశారు. సీపీయం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పోడు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, పలు మార్లు అభ్యర్థించారని, పలు ప్రజాసంఘాలు సుదీర్ఘంగా చేస్తున్న పోరాటాలకు దిగి వచ్చిన ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభించిందని ఆయన గుర్తుచేశారు. భద్రాచలానికి రూ.1000 కోట్ల నిధులతో వరదలు రాకుండా చర్యలు చేపడతామన్న ముఖ్యమంత్రి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం అన్యాయమని ఆయన దుయ్య బట్టారు. జిల్లా మంత్రి అజయ్‌కుమార్ బాధ్యతా రాహిత్యానికి ఇది నిదర్శనమని అన్నారు. వరదల సమయంలో ప్రజలను రక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చర్యలు తీసుకున్నాయో స్థానిక ఎమ్మెల్యే కానీ, ఎంపీ కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించ కపోవడం అన్యాయమని వారు అన్నారు. భద్రాచలం డివిజన్‌లోని గోదావరి వరదల వల్ల ప్రతి సంవత్సరం తీవ్రంగా నష్టపోతున్న ప్రజలను ఆదుకుని వరదల నుండి వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీయం దుమ్ముగూడెం, చర్ల మండలాల కార్యదర్శులు కారం పుల్లయ్య, కారం నరేష్, పలువురు చర్ల, దుమ్ముగూడెం మండలాల సీపీయం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేయండి

**-దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జూలై 02వ తేదీన ఖమ్మం పట్టణంలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేయాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు (అబ్బులు) కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. శుక్రవారం లక్ష్మీనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఖమ్మంలో జరిగే జనగర్జన సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ సభకు ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహూల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిధులుగా విచ్చేస్తున్నారని, అందుకు దుమ్ముగూడెం మండలం నుండి కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పలరెడ్డి, కుర్సం మారయ్య, లంకా శివ, కనుబుద్ధి దేవా, జిలకర్ర వెంకటేశ్వర్లు, సందీప్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కూడా 'రావణుడు' ఉన్నాడు

- అందరం కలిసి త్వరలోనే దీపావళి చేసుకుందాం
- రాజకీయాలు చేయడానికి కాదు సేవ చేయడానికి వచ్చాను
- పుట్టినరోజు వేడుకల్లో హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు




కొత్తగూడెం, జూన్ 30 – ప్రభాతవార్త:
రామాయణంలో రావణుడు ఉన్నట్లే... కొత్తగూడెంలో కూడా రావణుడు ఉన్నాడని, అతని ఆగడాలతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే మనమంతా దీపావళి జరుపుకుందామని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. హెల్త్ డైరెక్టర్, జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను కొత్తగూడెం క్లబ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భారీ కేక్‌ను కట్ చేశారు. అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ సభా వేదిక వరకు తోడ్కొని వచ్చారు. గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెంలో సేవా కార్యక్రమాలు చేపడుతుంటే గత ఏడాదిగా ప్రజలకు అందకుండా అడ్డుకుంటున్నారని, ఇప్పుడు ఈ రోజు అడుగడుగునా తన కార్యక్రమం అడ్డుకున్నారని అన్నారు. తాను ఇక్కడ రాజకీయాలు చేయడానికి రాలేదని, రాజకీయం అంటే తన ఉద్దేశంలో సేవే అని అన్నారు. మీరు చెప్పే రాజకీయాల్లోకి రావడానికి తాను సిద్దంగా ఉన్నామని, తనకు ఇంకా ఏడేళ్ల సర్వీస్ ఉందని, దాన్ని సైతం తృణప్రాయంగా వదిలి మీ కోసం రావడానికి రెడీ అన్నారు. తనను ఎక్కువగా ఇబ్బంది పెడితే మండే సింగరేణి బొగ్గులా మండుతూ పైకి లేస్తానని అన్నారు. కొత్తగూడెంకు ఆటోనగర్, విమానాశ్రయం రావాలని, ఇక్కడ నీళ్లు సరిగ్గా రావడం లేదని, ఇక్కడ అన్ని అవకాశాలు వనరులు ఉన్నాయని, అయితే ఎక్కడో లోపం ఉందని, సీఎం కేసీఆర్ ఎన్నో చేస్తున్నారన్నారు. ఇక్కడ పోలీస్, రెవెన్యూ యంత్రాంగానికి సరిగ్గా పనిచేయనివ్వడం లేదని విమర్శించారు. జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా చేస్తోన్న సేవలు వివరించారు. త్వరలో మీ ముందుకు వస్తానని, ప్రతీ ఇంటికి, ప్రతీ గూడెంకు వెళ్తానని అనానన‌రు. గడప గడపకు గడల నేనున్నా మీ పెద్ద కొడుకులా అన్నారు. రాష్ట్ర ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ పాల్గొని మాట్లాడుతూ... హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు లాంటి మంచి వ్యక్తి రాజకీయాల్లోకి రావడం శుభపరిణామం అని అన్నారు. రాష్ట్ర ఈఎన్‌జీవో అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ మాట్లాడుతూ... గడల శ్రీనివాసరావుకు తమ మద్దతు ఉంటుందని, మంచి వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం నాయకుడు రాంబాబు యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడ్ పాల్గొన్నారు.






## మాత్రిక డిజైనర్స్ వారి ఆషాడం సేల్‌ను ప్రారంభించిన మేయర్ నీరజ



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :
మాత్రిక డిజైనర్స్ వారి ఆషాడం సేల్‌ను ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ (రాజ్పుథ్) నందు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాత్రిక ఫౌండర్ ఉమామహంతి, మాంచా మాట్లాడుతూ .. 3 రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ నిర్వహించబడుతుందని, ఈ ఎగ్జిబిషన్‌లో లహెంగాస్‌లో ఫ్లాట్ 50 శాతం, చీరలు, కుర్తీలపై ఫ్లాట్ 20 శాతం అన్ని రకముల పట్టు, ఫ్యాన్సీ, బెనారస్, కాటన్, టసర్, శారీస్, కుర్తీస్, లెహంగాస్, చుడీదార్స్, లేటెస్ట్ వెరైటీలతో ఖమ్మం నగర మహిళల మనస్సును ఆకట్టుకునే విధంగా సరసమైన ధరలతో ప్రత్యేకించి ఇప్పుడు ఖమ్మంలో ప్రవేశపెట్టడం జరిగిందని, కావున ఖమ్మం నగర ప్రజలు తప్పకుండా దరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మాత్రి ఫౌండర్ ఉమామహంతి, మాంచాలతో కలిసి మేయర్ నీరజ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు మంచినీటి సరఫరాలో అంతరాయం

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :
మంచినీటి సరఫరా ఫిల్టర్ బెడ్స్ నిర్వహణ, కొత్తగా నిర్మించిన రిజర్వాయర్లకు ఇంటర్ కనెక్షన్ నిమిత్తం మంచినీటి సరఫరా బంద్ చేయబడుతుందని, కావున నేడు, రేపు మధ్యాహ్నం వరకు నీటి సరఫరా ఉండదని కావున ప్రజలు గమనించి సహకరించాలని ఖమ్మం నగరపాలక సంస్థ తరుపున శుక్రవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచీ చీఫ్ మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్‌పెన్షనర్స్



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:
భద్రాచలంలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచీ చీఫ్ మేనేజర్ ఎల్‌జివివిబిఎన్ ఆచారిని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెఎస్ ఎల్‌వి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి 20 23 సంవత్సర డైరీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారుల సమస్యలపై చర్చించారు. సమస్యలపై మేనేజరు సానుకూలంగా స్పందిం చి సమస్యలు పరిష్కారిస్తామన్నారు. పెన్షనర్లకు పెన్షన్లు వచ్చి 4,5 రోజు లు వారికి అవసరమైన ప్రత్యేక కౌంటరులు ఏర్పాటు చేస్తామని, పెన్షనం్లకు లోన్లు ఇవ్వడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సత్వరమే ఋణాలు మంజూ రు చేస్తామని, తదితర సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే మేనేజర్ కొన్ని సమస్యలు పరిష్కరించినందుకు అభినం దించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి డి.కృష్ణమూర్తి, నాళం సత్యనా రాయణ, భద్రాచలం దేవస్థానం విశ్రాంత ఈఓ రామకృష్ణరాజు, సబ్బ రాజు, ఎం.హరనాథ్, కిషన్‌రావు, దుర్గాప్రసాద్, పురుషోత్తం పాల్గొన్నారు.



## భద్రాచలం త్రివేణి పాఠశాలలో హౌస్ ఎలక్షన్స్



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:
స్థానిక త్రివేణి పాఠశాలలో శుక్రవారం హౌస్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ఎలక్షన్స్ యొక్క విధానం తెలుసుకోవడానికి త్రివేణి పాఠశాల ఎంతో ఘనంగా వారికి ఎలక్షన్స్ విధానాన్ని నిర్వహించి తెలియజేయడం జరిగింది. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలకి తీయడానికి విద్యార్థులను నాలుగు విభాగాలుగా విభజించి వారి మధ్య పోటీ తత్వాన్ని పెంచడానికి ఎలక్షన్స్ నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ జంగాల మంజుల తెలిపారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి, ఓటు హక్కు యొక్క విధానాన్ని తెలియజేసి వారు ముందు ముందు వారి యొక్క ఓటు హక్కును ఉపయోగించుకొని సమాజంలో ఒక మంచి వ్యక్తిగా పరిగణించబడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇన్చార్జ్ నరేష్, క్యాంపస్ ఇన్చార్జి సందీప్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- కొండ దేవయ్య పటేల్
- శ్రీ సీతారామచంద్ర స్వామివారికి వినతిపత్రం అందజేత



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు 40 లక్షల మంది పైగా ఉన్నారని, రాష్ట్రంలోని మున్నూరు కాపులందరూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారని, మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మున్నూరుకాపుల ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు కృషి చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్నూరు కాపులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని శుక్రవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి వినతిపత్రం సమర్పించారు. మున్నూరుకాపుల అభివృద్ధికి ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలను రాజకీయ పార్టీ నాయకులు చేపట్టడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శులు ముత్యాల రాజశేఖర్, వి.ప్రసాద్, స్టేట్ ఆర్గనైజేషన్ బాపట్ల మురళి, భద్రాచలం మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు, మహేశ్వరరావు, చర్ల మండల అధ్యక్షులు నాగభూషనం, అడబబా వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి కృష్ణ, గుమ్మడి దుర్గాప్రసాద్, ఆకుల వెంకట్, రమేష్, కుక్కునూరు రమేష్, కుక్కునూరు వెంకట్, దుమ్ముగూడెం నాయకులు దేవా, సూరిబాబు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## జన గర్జన సభకు భారీగా తరలిరండి

- డా.తెల్లం వెంకట్రావు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగే జన గర్జన సభకు భారీ స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని డా.తెల్లం వెంకట్రావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో పొంగులేటి వర్గీయులు, అభిమానులతో శుక్రవారం లక్ష్మీనగరంలో ఆయన సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సోడి తిరుపతిరావు, మద్ది వనజ, నాయకులు మద్ది రాము, తోట రమేష్, కొమ్ము రంజిత్, నరేంద్ర, సోందె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జన గర్జన సభ వల్ల బిఆర్ఎస్ పార్టీ భయపడుతుంది



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

జూలై 02వ తేదీన ఖమ్మం వేదికగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేస్తున్నటువంటి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభగా జన గర్జన సభకు ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరు కాబోతున్నారని, ఇదే వేదికపై రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనవాస్‌రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఆయన అనుచరబలగం కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని, సభను విజయవంతం కాకుండా చేయాలని జనగర్జన సభకు ఆర్టీసీ బస్సులను కేటాయించొద్దని ప్రభుత్వం నుంచి ఆర్టీసీ డిపో అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని అన్నారని, ఈ బిఆర్ఎస్ ప్రభుత్వ నియంతపాలన, నియంతృత్వ ధోరణిపై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు శుక్రవారం భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భద్రాచలం ఆర్టీసీ డిపో ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సరెళ్ళ మాట్లాడుతూ.. జూలై రెండవ తేదీన ఖమ్మం వేదికగా జరిగే జనగర్జన సభలోనే భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ విజయోత్సవాలు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆయన అనుచరబలగం కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగితే ఇక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని విజయనీ ఆపడం ఎవరి తరం కాదని గ్రహించి, తెలంగాణ రాష్ట్రంలో తమ మనుగడే ప్రశ్నార్ధకం అవుతుందని భావించిన బిఆర్ఎస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలకు తెరలేపింది అన్నారు. ఈ కుట్రలో భాగంగా ఖమ్మం జనగర్జన సభకు కాంగ్రెస్ కార్యకర్తలను తీసుకువెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు కేటాయించాలని డిపో అధికారులను కాంగ్రెస్ నాయకులు కోరగా ప్రభుత్వ పెద్దల నుంచి తమకి ఒత్తిడి ఉందని, బస్సులను కేటాయించడం జరగదని తేల్చి చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీగా ఒకటే చెప్పదలుచుకున్నామని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన జనగర్జన సభకు జనగర్జన సభకు వచ్చే ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను కూడా ఆపలేరని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ద్విచక్ర వాహనాలు లేదా కాలినడకనైనా ఖమ్మం సభకు చేరుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, సరెళ్ళ వెంకటేష్, రాసమల్ల రాము, మాగాపు రాజు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అంబటి మణికంఠ, బలబద్రి మణికంఠ, సిద్ధి గణేష్, రామ్ ప్రసాద్, కొత్త నిఖిల్, నాగరాజు, అరవింద్, శీను, వెంకన్న, పులిదిండి సాగర్, సతీష్, కొప్పుల సాయి, మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, ఒంపోలు దేవకి, మైనార్టీ సెల్ నాయకులు ఎండి బాబాజీ, ఎస్‌కే.వసీమా, ఎస్‌కే.హసీనా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఐ నర్సయ్యకు డిఎస్పిగా పదోన్నతి



*మహబూబాబాద్, జూన్30, ప్రభాతవార్త*

ఆర్.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎన్.నర్సయ్య ఎ.ఆర్ డిఎస్పిగా పదోన్నతి పొందడంతో శుక్రవారం జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. 2007బ్యాచ్‌లో ఆర్.ఎస్.ఐగా విధుల్లో చేరి కొత్తగూడెం, ఖమ్మంలో విదులు నిర్వహించారు. 2016లో ఆర్.ఐగా పదోన్నతి పొంది వరంగల్ రూరల్, మహబూబాబాద్‌జిల్లాలో నిర్వహించారు. ఇప్పుడు డిఎస్పిగా పదోన్నతిపొంది ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌లో డిఎస్పిగా విదులు నిర్వహించనున్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంటు చేసి, ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపులో భాగంగా బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ కార్మికులు జూలై 6 నుండి చేపట్టబోయే నిరవధిక సమ్మె నోటీసును మండల పరిషత్ సూపరింటెండెంట్ రవీంద్రబాబు, సీనియర్ నాయకులు జి.రఘుకుమార్‌కి అందించారు. సమ్మె నోటీసులో పెట్టిన 17 డిమాండ్స్‌ని పరిష్కరించని యెడల జూలై 6 నుండి నివరధిక సమ్మెలోకి వెళతారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల బాధ్యులు రాయల వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది వై.వెంకన్న, సతీశ్, అక్కమ్మ, వీరయ్య, అనిల్, పున్నమ్మ, సీతమ్మ, సునిత, స్వరూప, ఇజగిరి, పుల్లయ్య, యాకూబ్, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వంద స్థానాలు గెల్చుకోవాలి:కెటిఆర్



*మరిపెడ, జూన్30, ప్రభాతవార్త*

త్వరలో జరుగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వందస్థానాలను గెల్చుకోని సత్తాచాటాలని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి కె.తారక రామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో పురుషోత్తమాయగూడెంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి స్వగృహంలో తేనేటి విందులో పాల్గొన్నారు. దేశంలో మొత్తం 28రాష్ట్రాలు తెలంగాణవైపు ఆసక్తిగా చూస్తున్నాయన్నారు. పొడు రైతులకు పొడు పట్టాలు ఇచ్చి రైతుల కష్టాలను కడతేర్చిన ఏకైక నాయకుడు సిఎం కేసీఆర్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడి నినాదాలు, ఉపన్యాసాలు చెప్పడమే తప్పా అభివృద్ధి చేతకాదని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కోసం 24వేల కోట్లు కేంద్రాన్ని అడుగగా 24పైసలు కూడా కేంద్రం ఇవ్వలేదన్నారు. కేటిఆర్ వెంట మంత్రులు సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపి కవిత, స్థానిక సర్పంచ్ నూకల అభినవ్‌రెడ్డి, నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, గంధసిరి అంబరీష తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సాంప్రదాయబద్ధంగా పన్నిభవాని వేడుకలు



*మరిపెడ, జూన్30, ప్రభాతవార్త*

మండలంలోని దంట్లకుంట తండ గ్రామపంచాయతీ పరిధిలో గిరిజనుల ఆరాధ్యదైవం అయిన పన్నిభవాని(పన్నిదాది) అమ్మవారి ఆలయంలో గిరిజనులు ప్రత్యేక పూజలు చేశారు. గిరిజన మహిళలు జలబిందెలతో గ్రామ పురవీదుల్లో ఊరేగింపుగా పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ప్రజలంతా పాడిపంటలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని వేడుకున్నారు. నేడు గ్రామంలోని బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాన్ని స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై బొడ్రాయి వేడుకను విజయవంతం చేయాలని నిర్వహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు భరత్‌కుమార్, స్థానికులు భూక్య వెంకన్న, బానోత్ పాండు, పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్‌లను అరికట్టాలి

*మరిపెడ, జూన్30, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి,పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం జిల్లాకు వస్తున్న నేపథ్యంలో బిజెపి, ఎస్ఎఫ్ఐ, కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని అరికట్టాలని ముందస్తు అరెస్ట్‌లు అప్రజాస్వామికమని బిజెపి జిల్లా నాయకులు భూక్య కాంతమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు వీరబాబు అన్నారు.




# జన గర్జన సభను విజయవంతం చేయండి




*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీ బ్లాక్ మహిళా అధ్యక్షరాలు బర్ల నాగమణి మాట్లాడుతూ .. రాహూల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రకు సంఘీభావంగా తెలంగాణ సీఎల్పీ నేత మధిర శాసనసభ్యులుమల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగి బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అన్యాయాలను తెలుసుకుని ఈ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ ఖమ్మం వరకు 1350 కిలోమీటర్లు కొనసాగిన యాత్రకు గుర్తింపుగా జూలై 02వ తేదీన ఆదివారం ఖమ్మంలో జన గర్జన సభ వేదికగా ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహూల్‌గాంధీచే సన్మానించడం జరుగుతుందని, కావున మండలంలోని పినపాక నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళా సంఘ నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల మహిళా అధ్యక్షురాలు భూక్యా సుగుణ, మండల ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, నందిపాటి రాములు, యువజన నాయకులు కొవ్వారపు వెంకటేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవకారులపై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని గోడపత్రిక ఆవిష్కరణ



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*

బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలోని చింతలక్ష్మీనగర్‌లో ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పెద్దగోని ఆదిలక్ష్మీ మాట్లాడుతూ .. ములుగు జిల్లా తాడ్వాయి మండలం పోలీసు స్టేషన్‌లో ఆగష్టు 19,2022న కేసిఆర్ ప్రభుత్వం అన్యాయంగా పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వీ.సంధ్య, మరో 145 మంది ప్రజాతంత్ర విప్లవకారులపై పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం కేంద్రంగా గోదావరి ముంపు బాధితులు ఇండ్లు లేని నిరుపేదలైన ఆదివాసీ, దళిత ఇతర మహిళా పోరాడాలకు ఆమె అండగా నిలబడ్డారని, తెలంగాణ రాష్ట్ర సాధనలోను ఆమె కీలక పాత్ర పోషించారని, రాష్ట్రంలో, దేశంలో అణచివేత మహిళలకు అండగా ఉన్నారని, ఫాసిస్టు పాలకుల విధానాలను ప్రశిస్తుందని, ప్రశ్నించే గొంతుకలపై పాశవిక నిర్భందం కొనసాగుతుంది. ఈ నిర్భంధాలను పీడిత మహిళలను సమీకరించి ఎదిరిస్తామని పెద్దగోని ఆదిలక్ష్మీ తెలిపారు. తాడ్వాయి కుట్ర కేసు ఎత్తివేసేంత వరకు మహిళా పోరాటాలు కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకులు సున్నం భూలక్ష్మీ, కుర్సం సుజాత, పర్షిక వెంకట రమణ, కొడెం రాధ, బండ్ల కమల, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు పట్టాభిషేకం

- గిరిజనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్- గిరిజన జాతి చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయం
- అడవి బిడ్డలకు అండ దండ  కేసీఆర్ అన్న ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం గిరిజనులకు పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పట్టాల పంపిణీ కార్యక్రమం పాల్వంచలోని సుగుణ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు, రోడ్డు రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా పోడు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాట్లాడుతూ దశాబ్దాల పోడు భూముల



సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ గిరిపుత్రులకు భూపట్టాలు అందించి వారిని యజమానులుగా చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న గొప్ప నిర్ణయమని కొనియాడారు. ఇది చారిత్రిక అధ్యాయమని చరిత్రలోనే ఒక మైలురాయిగా మిగిలిపోతుందని కొనియాడారు. గిరిజన జాతి చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రం ఆవిర్భవించే సమయానికి ముందే పోడు సాగుపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్న ఆదివాసీ గిరిజన కుటుంబాలకు పట్టాలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారని, పలు సందర్భాభల్లో కూడా పేర్కొన్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,06,369 ఎకరాలకు 1,51,146 మంది లబ్దిదారులకు పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అడవి బిడ్డలకు అండదండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని, ఇల్లెందు నియోజకవర్గంలో 15,598 పోడు భూములకు పట్టాలు అందుకోవడం హర్షనీయమన్నరు. శాశ్వత పరిష్కారానికి మార్గం చూపి గిరిజనుల బతుకుల్లో వెలుగు నింపిన కేసీఆర్‌కు ఎమ్మెల్యే హరిప్రియ కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి  పాదయాత్ర



ఇల్లెందు, ప్రభాతవార్త : అంగన్వాడీ టీచర్లు అని తోక తగిలించిన ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులు చేయవలసిన బీఎల్‌వో పనిని అంగన్వాడీలకు అప్పగించి పిపిల్లలకు పౌష్టికాహారాన్ని అందించే సేవలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, ఈసం వెంకటమ్మలు అన్నారు. అంగన్వాడీ సెక్టార్ సమావేశంలో శుక్రవారం జరిగింది. వారు మాట్లాడుతూ జూలై 10 అంగన్వాడీ కోర్కెల దినం సందర్భంగా పాల్వంచ నుంచి కలెక్టరేట్ వరకు నల్ల దుస్తులతో 10కె పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వెళ్లడించారు. ముకుందాపురం, నాయకులగూడెం, సుదిమళ్ల, రాగబోయినగూడెం, కొమరారం సెక్టార్ మీటింగులలో వారు పాల్గొని పాదయాత్రని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇల్లెందు ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు చింతా రాంబాయి, కల్లెపల్లి మరియా, షేక్ ఫాతిమా, ఆలేటి సంధ్య, యాకమ్మ, వెంకమ్మ, అలివేలు, మంగ, కుమారి, అంజమ్మ, శ్రీలత, పద్మ, ఉమాబాయి, చంద్రకళ పాల్గొన్నారు.

## బీజేపీ వేగాన్ని తట్టుకోలేక గందరగోళం సృష్టిస్తున్న దుష్ట రాజకీయాలు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : బీఆర్ఎస్ కుటుంబ పాలనను, రాష్ట్రాన్ని దోచుకుంటూ దివాళా తీయించిన వైనాన్ని ప్రజలకు వివరించి చైతన్య పరిచి మేలుకొలిపిన ఘనత బీజేపీదని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రాంచందర్‌నాయక్ అన్నారు. తమ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ నాయకత్వంలో పాదయాత్ర చేపట్టి కేసీఆర్ కుయుక్తులను, కుటుంబ దోపిడీని ఎండట్టి ఫామ్ హౌజ్, ప్రగతిభవన్ నుంచి బయటికి పరుగులు తీయించిన పార్టీ బీజేపీయేనని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేని కర్ణాటకలో తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వ పగ్గాలను చేపట్టిన కాంగ్రెస్ తమకు తిరుగు లేదని విర్రవీగడం అవివేకమన్నారు. జిల్లాలో కాంగ్రెస్ నుంచి గెలిపిస్తే మరుక్షణమే ఫిరాయించి కేసీఆర్ పల్లకి మోస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే మరుక్షణమే మళ్లీ ఉడాయిస్తారని తెలుసని ఎద్దేవా చేశారు. ప్రజలలో బీజేపీ పట్ల ఉన్న నమ్మకాన్ని దూరం చేయడం కోసం కుట్రల్ని పన్ని గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గెలిచేది, ప్రభుత్వం ఏర్పాటు చేసేది ఒక్క బీజేపీఏనని ఆయన స్పష్టం చేశారు.

## క్రీడా పాఠశాలలో బ్యాక్‌లాక్ సీట్లభర్తీ కోసం దరఖాస్తులు

గుండాల, జూన్ 30 ప్రభాతవార్త : మండలంలోని కాచనపల్లి క్రీడా పాఠశాల (బాలికల) నందు బ్యాక్‌లాక్ సీట్లభర్తీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని హెచ్‌ఎం శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతిలో-3, 8వ తరగతిలో-3, 6వ తరగతిలో-1 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల గిరిజన విద్యార్థినిలు జులై 1న కిన్నెరసాని క్రీడా పాఠశాల హెచ్‌ఎం చందుకు కుల, ఆదాయ, స్టడీ సర్టిఫికెట్లతో పాటు ఆధార్‌కార్డుతో ఉదయం 9 గంటకు అందజేయాలని అదే రోజు సాయంత్రం 5 గంటలకు తుది ఎంపికలు విడుదల చేస్తారని తెలిపారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి : పిడియస్‌యు

గుండాల, జూన్ 30 ప్రభాతవార్త : పిడియస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శికాంపాటి పృద్విని కాచనపల్లి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం సరైంది కాదని ప్రతీ ఒక్కరూ ఖండించాలని కొత్తగూడెం డివిజన్ ప్రధాన కార్యదర్శి బానోత్ నరేందరర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కనీస అవసరాలను తీర్చడంలో విఫలమైందని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, మేధావులు ఖండించాలని కోరారు.

## 2న ఖమ్మంలో జరిగే గర్జన సభకు రండి



కామేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త: పొంగులేటి శ్రీనన్న కాంగ్రెస్ పార్టీలో చేరిక నేపథ్యంలో జూలై 2న ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన మహాసభకు విరివిగా తరలివచ్చి విజయవంతం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం  పండితాపురంలో నిర్వహించిన సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలనను గద్దె దించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సభకు పార్టీ పెద్దలు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి విచ్చేయుచున్నారని వారి సమక్షంలో పొంగులేటి శ్రీనన్నతో పాటు అభిమానులు, భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని  తెలిపారు. నిజమైన ప్రజాస్వామ్యం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటుందని అభిప్రాయపడ్డారు. పొంగులేటి శ్రీనన్న ఆదేశాల మేరకు కామేపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కార్యకర్తల్ని కలుపుకొని జన సమీకరణ చేసి దాదాపు 15వేల మందిని జనగర్జన సభకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు బానోతు నర్సింహానాయక్, శీలం పుల్లయ్య, తొండల ముత్తయ్య, మేకల మహేష్‌బాబు, బండి ఉపేందర్, పాటిబండ్ల ప్రసాద్, మొగిలి శ్రీను, దొడ్డ నాగేశ్వరరావు, బానోతు లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు ఏరియాలో స్వచ్ఛత పక్వాడా నిర్వహణ



ఇల్లెందు, ప్రభాతవార్త : కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేవాలతో ఈనెల 16 నుంచి 30 వరకు సింగరేణిలో చేయి చేయి కలుపుదాం - స్వచ్ఛ ఉద్యమం చేపడదాం అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవాలను పురస్కరించుకొని జీఎం కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏరియా జీఎం జాన్ ఆనంద్ మట్లాడుతూ స్వచ్ఛ భారత్ ఒక గొప్ప కార్యక్రమం అని, స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో స్వచ్ఛత, పరిశుభ్రత ముఖ్య భూమిక పోషిస్తుందని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లైతే మన ఆరోగ్యం కూడా బాగుం టుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ విధిగా తమ గృహాలను ఏ విధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగాఉంచుకోవాలని తెలిపారు. అనంతరం కొందరు జర్నలిస్టులకు నారా సంచులు, పండ్ల మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధి కారి పంజాల శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, పర్యా వరణాధికారి ధనుంజయరెడ్డి, డీవైపీఎం శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్,  ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ఇల్లెందులో  భాస్కర్‌రావు వర్ధంతి



ఇల్లెందు, ప్రభాతవార్త : ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లెందులో సంఘ మాజీ ఉప ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి భాస్కర్‌రావు 32వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్మిక పక్షపాతి, విమర్శకుడుగా, కార్మిక హక్కుల కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శంకర్, ఎండి నజీర్ అహ్మద్, బంధం నాగయ్య, జంగంపల్లి మోజెస్, సాంబమూర్తి, నెల్లి కొమరయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, వడ్లకొండ పోచయ్య పాల్గొన్నారు.

## నేషనల్ ఎస్టీ కమీషన్‌లో సింగరేణి అధికారులు, భూనిర్వాసితుల సమావేశం

ఇల్లెందు, ప్రభాతవార్త : జీవో నెంబర్ 34 ప్రకారం సింగరేణి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కొందరు భూనిర్వాసితులు ఇల్లెందు జేకే-5 ఓసీ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నుంచి జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. నిర్వాసితుల సమస్యలపై స్పందించిన కమీషన్ శుక్రవారం సింగరేణి అధికారులతో దిల్లీలోని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. నిర్వాసితుల తరుపున మహాశక్తి ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మాలోత్ దిలీప్‌కుమార్ తన వాదనలు వినిపిస్తూ ఆర్‌అండ్‌ఆర్ పాలసీలోని కుటుంబం నిర్వచనం ప్రకారం ప్రాజెక్టలోని అన్ని కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని కమీషన్ను కోరారు. సింగరేణి తరుపు డైరెక్టర్ బలరాం ఐఆర్ఎస్ తమ వాదనలను వినిపిస్తూ కుటుంబలో ఒకరికి ఉద్యోగం కల్పించామని, ప్రత్యేక కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించలేమని తెలిపారు. ఇరు వాదనలు విన్న కమీషన్ నెంబర్ అనంతనాయక్ కుటుంబానికి కచ్చితమైన నిర్వచనం ఏంటో నెల రోజుల్లోగా తెలియజేయాలని డైరెక్టర్ బలరాంకు ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రాజెక్టులో ఎన్ని కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చారో, ఆ సమాచారాన్ని కమీషన్‌కు తెలపాలని దిలీప్‌కుమార్‌ను కమీషన్ ఆదేశించింది. సమావేశంలో జీఎం బసవయ్య, నిర్వాసితులు ఇర్పా నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కుబడిగా సాగిన సర్వసభ్యసమావేశం
### -గైర్హాజరైన అధికారులపై చర్యలు చేపట్టాలి




*గార్ల, జూన్30 ప్రభాతవార్త:*
మండల ప్రజల సమస్యలను పరిష్కరించి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు పలుప్రజాసమస్యలపై అధికారులతో చర్చ జరిగే సర్వసభ్య సమావేశంలో పలుశాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగుతు పలు ప్రజాసమస్యలు, అభివృద్ధి పను పరిష్కారం కాక కుంటుపడుతున్నాయని వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటిసీలు మాళోత్ వెంకట్‌లాల్, గుండెబోయిన నాగమణి అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మంధిరంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో ప్రజాప్రతినిధులు పలు సమస్యల పరిష్కారంపై ఆగ్రగహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మండల సర్వసభ్యసమావేశంలో 12శాఖలకు పైగా మండల అధికారులు హజరుకాకపోవడంతో నిరుత్సాహం వ్యక్తం చేస్తు ఈమద్యకాలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలుశాఖల అధికారులు గైర్హాజరు అవుతున్నా వారిపై శాఖపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9యేండ్లు కావస్తున్నా మండలంలో రాంపురం, మద్దివంచ పంచాయితీ గ్రామాలకు సరియైన రహదారి మార్గం లేక తల్లాడుతు పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక ప్రధాన సమస్యగా మిగిలిపోయిందని వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. నిర్మాణం చేపడుతామని ప్రజాప్రినిధులు హమీలు ఇచ్చి కాలయాపన చేయడం సరికాదని, సమస్యలపై గొంతెత్తే ప్రజాసంఘాల నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టులను నిరసిస్తు సమావేశం నుండి బైకాట్ చేశారు. మండల పరిధిలో విద్యుత్‌షాకుతో వేలరూపాయల విలువచేసే పశువులు మృతి చెందుతున్నాయని, విద్యుత్ షాకు కాకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని, పలు గ్రామాలలో అవసరమైన విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేయాలని ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ సంబందిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మండల ప్రజలకు 24గంటల పాటు వైద్యసేవలు అందిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ మాట్లాడారు. మండల పరిధి సీతంపేట, పెద్దకిష్టాపురం పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తీర్ణశాతం లేకపోవడం, విద్యార్థులకు సరిపడ ఉపాద్యాయ సిబ్బంది లేకపోవడం చదువులో వెనుకబడిపోతు నష్టపోతున్నారని ఉపాద్యాయులను తక్షణమే నియమించాలని సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. ఇంటింటికి మిషన్‌భగీరధ నీటిని అందించాలని మండల కేంద్రంలో సిసి రోడ్ల తవ్వకాలు చేసి చిందరవందరగా వదిలేసారని, మంచినీరు వృదాగా పోకుండా పైపులైన్‌ల మరమ్మతు చేపట్టి పైపుల లీకులను నియంత్రించాలని మండల కోఆఫక్షన్ సభ్యులు ఖదీర్‌బాబా అన్నారు. గైర్హాజరైన అధికారులపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచులు అజ్మిర బన్సిలాల్, భూక్యమోతిలాల్, ఎంపిటిసిలు ధనియాకుల రాజకుమారి, అధికారులు రవీందర్, డిప్యూటి తహశీల్దార్ వీరన్న, కిషోర్, కార్యదర్శులు, పలుశాఖల అధికారులు, తదితరులున్నారు.

## కెటిఆర్‌ను కలిసిన ఎంపిపి

*గార్ల, జూన్30 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి కల్వకంట్ల తారకరామారావును శుక్రవారం మానుకోట జిల్లా కేంద్రంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ మర్యాదపూర్వకంగా కలిసారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో కెటిఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న పర్యటనలో భాగంగా తొలుత ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియా హరిసింగ్ నాయక్‌తో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఇటివల మండల కేంద్రంలో ఎంపిపిపై జరిగిన దాఢి సంఘటనపై ఆగ్రహాన్ని, నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీస్‌శాఖ అధికారులను ఆదేశించినట్లు ఎంపిపి తెలిపారు. ఎంపిపి కుటుంబానికి అండగా ఉంటామని కెటిఆర్ సూచించినట్లు తెలిపారు.



## కోర్టు పనులు పరిశీలించిన అనిత వాణి



*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలోని మల్లారం రోడ్‌లో గల ఎస్సీ బాలుర వసతి గృహంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నిర్మాణ పనులను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనిత వాణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోర్టు అవసరాలకు అనుగుణంగా ఎలా నిర్మాణం చేపట్టాలో నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రాంగణం అంతా తిరిగి మౌలిక సదుపాయాలు ఏఏ ప్రాంతాల్లో చేపట్టాలో తెలియజేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింట్‌డెంట్ రామిశెట్టి రమేష్, సత్తుపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పి రమేష్, శ్రీనివాసరావు, మారం సతీష్, వెంకటరావు, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ యుగంధర్, అబ్దుల్‌జిన్నా పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీపై మంత్రికి జర్నలిస్టుల వినతి



*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*
జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా టియుడబ్ల్యూజె టిజెఎఫ్ ఐజెయుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థికశాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను కల్లోజి శ్రీనివాస్, చంద్ర నర్సింహారావు, సాంబశివరావు, రవి, చెంగపోగు సైదులు, కృష్ణంరాజు, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, శ్యామ్ తదితరులు కలుసుకొని వినతిపత్రం అందజేయగా దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్‌రావు వీలైనంత త్వరలో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.

## క్రీడాపాఠశాలకు ఎంపికైన మొద్దులగూడెం విద్యార్థి

*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మొద్దులగూడెంలో గల ప్రభుత్వ గిరిజన ఆదర్శ ప్రాధమిక పాఠశాలకు చెందిన విద్యార్థి ఆదర్శ క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం జరిగింది. పాఠశాలకు చెందిన రాజిని సంతోష్ కిన్నెరసానిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా అంశాల పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబర్చి కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి సంతోష్‌ను, సీటు సాధనకు కృషిచేసిన హెచ్ఎం నాగరాజులను ఎంఇఓ కీసరి లక్ష్మి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పూచి శ్రీనివాస్. సర్పంచ్ సున్నం రాము అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్ర కార్యవర్గ ఇంచార్జిల సమావేశానికి తాటి

*దమ్మపేట ఏజెన్సీ, జూన్ 30, ప్రభాతవార్త:*
పీపుల్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జూలై 2న జన గర్జన సభకు ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, పార్టీ నాయకులు విచ్చేస్తున్న సందర్భంగా జన గర్జన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ, నియోజకవర్గ ఇంచార్జిలతో ఖమ్మంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఇంచార్జిలు ఐక్యంగా పనిచేసి జగనర్జన సభను జయప్రదం చేయాలని కోరారు.




## జన గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన జారె



*దమ్మపేట ఏజెన్సీ, జూన్ 30, ప్రభాతవార్త:*
జూలై 2న ఖమ్మంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జన గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జగనర్జన సభ పోస్టర్‌ను అశ్వారావుపేట నియెజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందలపల్లి, రంగువారిగూడెం, జలవాగు, మారెప్పగూడెం, పాత చీపురుగూడెం, గ్రామాలలోని కాంగ్రెస్ కార్యకర్తలను కలిసి ఖమ్మంలో జరిగే బారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచర గణంతో కాంగ్రెస్‌లో చేరుతున్న సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చినశెట్టి యుగేందర్, పర్వతనేని ప్రసాద్, పూనెం వెంకటేశ్వరరావు, సాయిల నర్సి, సుగసాని శ్రీధర్‌బాబు, ముళ్లపూడి వెంకటేశ్వరరావు, తాపా నాగరాజు, మొడియం వెంకటేశ్వరరావు, చింతల చెరువు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చుతున్న కేంద్రం



*దమ్మపేట, జూన్ 30 ప్రభాతవార్త:*
కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం మతం పేరుతో, కులాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు పెంచే విధంగా విధానాలు అమలు చేస్తుందని సిపిఎం జిల్లా నాయకులు కె పుల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరుగుతున్న రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొని పార్టీ నిర్మాణం, కర్తవ్యాలుపై బోధించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా ఓడించాలని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం వాగ్దానాలు చేసిన ప్రకారం ప్రజల సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, బుడితి చిరంజీవి, దొడ్డ లక్ష్మినారాయణ, యండ్రాతి అప్పారావు, పిల్లి నాయుడు, కొప్పుల శ్రీనివాసరావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు సిగ్గుచేటు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*



సిపిఎం ప్రజాపంథా పాల్వంచ్ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు కంగాల కల్లయ్యలను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని ప్రజాపంథా మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులు చేయడం ఏమిటని, ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చెప్పే అవకాశం కూడా లేదా అని అన్నారు. ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రకటించగా మంచిదే అయినా 4.14లక్షల మంది పోడు సాగుదారులకు 12.46లక్షల ఎకరాలకు దరఖాస్తులు చేసుకోగా అందులో 1,50,015 మందికి 4,05,601 ఎకరాలకు మాత్రమే హక్కులు కల్పించడం సరికాదని నేటి వరకూ సాగులో ఉన్న పోడు భూములన్నింటికి పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## జనగర్జన సభను విజయవంతం చేయండి



వైరా,జూన్30,ప్రభాతవార్త:

జులై2న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జనగర్జన, కాంగ్రెస్ ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేయాలని, ఈ సభలో ముఖ్య అతిధిగా రాహుల్‌గాంధి విచ్చేయుచున్నారని, వైరా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు వేలాదిగా తరలిరావాలని టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తినాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పిలుపునిచ్చారు. వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వైరా నియోజకవర్గంతో పాటు ఖమ్మం జిల్లావ్యాప్తంగా కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరి నాయకత్వంలో రాహుల్‌గాంధి సభకు లక్షలాదిగా కార్యకర్తలను తరలిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకఉలు కట్ల సంతోష్, రేచర్ల రాముడు, నంద్రు నాగరాజు, పానం భాస్కర్,గుత్తికొండ వీరబాబు, రేచర్ల పుల్లయ్య, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల విశ్వనాధం, కట్ల శ్రీకాంత్, బుస రాంబాబు, రాయి హుస్సేన్, కొక్కిరేణి లింగయ్య, అంబడపూడి నాగరాజు, అబ్బూరి కాంతయ్య, యామాల భాస్కర్, పాగోలు హరీష్, ధీరావత్ రవికుమార్, బండ్ల కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఐసెట్ ఫలితాల్లో ఠాగూర్ విద్యార్థినికి రాష్ట్రస్థాయి ర్యాంక్

వైరా,జూన్30,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ఎంబిఏ ఎంసిఏ కోర్సులో ప్రవేశాల కోసం నిర్ణయించిన టిఎస్ ఐ సెట్23 ఫలితాల్లో ఠాగూర్ విద్యాసంస్థలకు చెందిన ఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని మంచికంటి ధనుష్ 94.99% మార్కులతో రాష్ట్రస్థాయిలో 1754 ర్యాంకు సాధించిందని విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 6వ తరగతి నుంచి డిగ్రీ వరకు తమ సంస్థలో చదువుకున్న ధనుష్ చదవుతో పాటు వ్యాసరచన, డిబేట్, ఆటలు మీద సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనేదని తెలియజేశారు. ఈ సందర్భంగా ధనుష్‌ను ఛైర్మన్ వాసిరెడడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ సిహెచ్.కృష్ణారావు, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు పంపిణీ




వైరా,జూన్30,ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో వైరా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. వైరఆ మండలంలోశుక్రవారం విప్పలమడక, లింగన్నపాటెం, కొష్టాల, రెబ్బవరం, అష్ణగుర్తి, వల్లాపురం పాఠశాలల విద్యార్థులు 187 మందికి సుమారు 700 నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను గుర్తించి పేద విద్యార్థులకు సహాయపడాలనే తపనతో వైరా మండల పాఠశాలలను ఎంచుకొని సుమారు 700 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా అందజేసిన వాసిరెడ్డి సేవా సమితి కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈక ఆర్యక్రమంలో వాసిరెడ్డి సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సుబ్బారావు, వీరభద్రం, అర్జున్‌రావు, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు, రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 30

గత 9 సంవత్సరాల బిఆర్ఎస్‌పాలనలో అన్ని వర్గాలకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పలాలు అందుతున్నాయని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. కారేపల్లిలోగల బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్ ఆదేశానుసారం మండల అధ్యక్షులు ఉమాశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రంలో జరుగుతున్న అబివృద్ధి ఏ రాష్ట్ర ంలో జరగటం లేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో గల పోడు సమస్యను పరిష్కరించి పోడు సాగుదారులకు పట్టాలు అందించారన్నారు. అదేవిధంగా ఆసరా, కల్యాణలక్ష్మీ, రైతుబందు వంటి పథకాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా తెలంగాణ నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల రైతు బంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరావు,నాయకులు తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, అడపాపుల్లారావు, బానోతు పదా ్మవతి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు, కురసం సత్యనారాయణ, కుమార్,ఆదినారాయణ, ఎట్టి రజనీరామారావు

## మంత్రులను కలిసిన మదన్‌లాల్

వైరా,జూన్30,ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మన్‌లాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించిన ఎస్సై ప్రసాద్



వైరా,జూన్30,ప్రభాతవార్త:

వైరా ఎస్సై మేడా ప్రసాద్ శుక్రవారం పోలీస్‌స్టేషన్ వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవే సిబ్బందితో కలిసి వాహనదారులకు రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైరా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్సై మేడా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నిబంధనలు పాటిస్తూ తప్పకుండా హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉపయోగించాలని, కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు బాల్య, విజయ్, సైదయ్య, గ్రీన్‌ఫీల్డ్ హైవే సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## వైరా మండలంలో 8 పరీక్షా కేంద్రాలు

వైరా,జూన్30,ప్రభాతవార్త:

వైరా మండలంలో శనివారం జరిగే గ్రూప్4 పరీక్షకు 8 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వైరా మండలంలో జెడ్పిఎస్ఎస్ బాలుర పాఠశాల వైరా, జెడ్పిఎస్ఎస్ బాలికలు పాఠశాల వైరా, రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల వైరా, న్యూలిటిల్ ఫ్లవర్ కాలేజి వైరా, మధు విద్యాలయం వైరా, తెలంగాణ గురుకుల పాఠశాల వైరా కేంద్రాల్లో పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు చేశారు.




## జన గర్జన సభను విజయవంతం చేయాలి





కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 30

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే జన గర ్జన సభను జయప్రదం చేయాలని పొంగులేటీ వర్గీయులు బొర్రా రాజశేఖర్, బానోతు విజయాబాయి పిలుపునిచ్చారు. కారేపల్లిలో శుక్రవారం ప్రదాన వీధుల్లో మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్ఎన్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడుతూ ఎఐసిఇసి మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ సమక్షంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరబోతున్నారని అన్నారు. సింగరేణి మండలం నుండి పదివేల మందికిపైగా అభిమానులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్‌పార్టీయేనని త్వరలోనే తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కలసికట్టుగా అధికారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, గుగులోతు శ్రీనునాయక్, మల్లెల నాగేశ్వరరావు, గుమ్మా రోశయ్య, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఎంపిటిసి ఆలోతు ఈశ్వరీ నందరాజ్, సింగరేణి సర్పంచ ఆదెర్ల స్రవంతి, ఎండి హనీఫ్, నాగండ్ల జగన్, మండెపూడి సత్యనారాయణ, మాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐటిలో సీట్లు సాధించిన జూనియర్ కళాశాల విద్యార్థులు



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 30

సింగరేణి మండల కేంద్రమైన ప్రబుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు ఎన్ఐటిలో సీట్లు పొందగా శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం శాలువా కప్పి సన్మానించారు. కళాశాలలో చదివిన దారావత్ చేతన్‌కుమార్‌కు ఎన్ఐటి తిరుచానాపల్లి, దారావత అరవింద్ కుమార్ ఎన్ఐటి వరంగల్‌లో సీట్లు సాధించగా అజ్మీర శశికాంత్ జెఇఇ అడ్వాన్స్ ఫర్ కౌన్సిలింగ్‌లో వెయిటింగ్‌లో ఉన్నారని చెప్పారు. అత్యుత్తమ సంస్థలలో సీట్లు సాధించటం పట్ల తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులకు, మంచి ప్రతిభ ఉందని దానికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోడు సాగుదారులకు పట్టాలు పంపిణీ



కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 30

సింగరేణి మండలానికి చెందిన పోడు సాగుదారులకు శుక్రవారం ఖమ్మంలో పోడు పట్టాలను మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌లు పంపణి చేసారు. సింగరేణి మండలంలో వివిధ గ్రామ పంచాయతీలకు 1936 మంది రైతులకు నూతనంగా పోడుపట్టాలు మంజూరి అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతు జగన్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పి ఉమాశంకర్‌లతోపాటు పలువురు మండల నేతలు సర్పంచ్ మాలోతు కిషోర్,కుమార్, శంకర్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో వద్ద పొంగులేటి వర్గీయులు ధర్నా

## 2న జరిగే సభకు బస్సులు విడుదల చేయాలని డిఎంకు వినతి



సత్తుపల్లి,జూన్ 30, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో జూలై 2వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జన గర్జన సభకు ఆర్టీసీ బస్సులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సత్తుపల్లి ఆర్టీసీ డిపో వద్ద పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు శుక్రవారం డిపో ముందు ధర్నా నిర్వహించారు. 2వ తేదీన ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ సమీపంలో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన జగ గర్జన సభకు ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ మరియు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేయతలపెట్టిన జగ గర్జన సభకు ఖమ్మం జిల్లా నలుమూలల నుండి ప్రజలను కాంగ్రెస్ పార్టీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు పెద్ద ఎత్తున జన సమీకరణలో నిమగ్నమయ్యారు. ఇట్టి జగ గర్జన సభను బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సభకు ప్రజలను చేర్చకుండా ఆటంకం కల్పించాలని ఉద్దేశంతో ఆర్టీసీ డిపో అధికారులకు ఆదేశాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ పొంగులేటి వర్గీయులు పిడమర్తి రవి, కొండూరు సుధాకర్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, ఉడతనేని అప్పారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్ మందపాటి పద్మజ్యోతి రవీందర్‌రెడ్డి,మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి తదితర నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాను చేబూని ధర్నాను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2న ఎస్ఆర్ గార్డెన్ సమీపంలో నిర్వహించ తలపెట్టిన ఈ సభకు హాజరవుతున్న ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిల సమక్షంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన వర్గీయులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫార్టీ ఏర్పాటు చేసినటువంటి సభకు ధీటుగా పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి సభ నిర్వహించాలని సభను నిర్వహించాలని పొంగులేటి వర్గీయులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం బస్సులు,ఇతర ప్రైవేటు లారీలను కూడా ఈ సభకు జనాన్ని తరలించేందుక వాహనాలను కట్టడి చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ఖమ్మంలో ప్రజా గర్జనకు గతంలో ఏ పార్టీలు పెట్టనటువంటి సభలు, సమావేశాలకు భిన్నంగా పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి సభను విజయవంతం చేస్తామని పొంగులేటి వర్గీయులు పిడమర్తి రవి, కొండూరు సుధాకర్‌లు పేర్కొన్నారు. అనంతరం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మికి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి



సత్తుపల్లి,జూన్ 30, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సత్తుపల్లి వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మకు , ఎంఈఓ రాములు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు నిమ్మటూరి రామకృష్ణలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గత విద్యా సంవత్సరం సెప్టెంబర్ నెల నుంచి ఈ రోజు వరకు కోడి గుడ్లకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, 9, 10 వత తరగతుల మెనూ చార్జీలు చెల్లించాలని, 1 నుండి 8వ తరగతి వరకు ఉన్న ఫెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పెంచిన గౌరవ వేతనం నెలకు రూ. 3 వేలు ఏరియల్‌తో సహా చెల్లించాలని డీఈఓ సోమశేఖర్ శర్మను కోరడం జరిగిందని రామకృష్ణ తెలిపారు. జూలై 5 నాటికి ఫెండింగ్ బకాయిలు రానట్లయితే జూలై 10 నుండి నివధిక సమ్మెకు కార్మికులు దిగుతారని డీఈఓకు రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో మధాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు జెరీన, శ్రీలక్ష్మి, శ్రీదేవి, పూసి సీత,, సక్కు బాయి, సీత, శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు పేదలకు అన్నదానం చేయటం అభినందనీయం:డాక్టర్

తల్లాడ, జూన్ 30, ప్రభాతవార్త

అంబేద్కర్ భవనం సాధన కమిటి ఆధ్వర్యంలో ప్రతి రోజు పేదలకు అన్నదానం చేయటం అభినందనీయం అని మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అన్నారు. గ్రామపంచాయితీ ఆవరణలో గత పది రోజుల నుంచి సీరియస్ ఉద్యమ నేత కమిటీ చైర్మన్ మోదుగు ఆశీర్వాదం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా డాక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌పై మమకారంలో అన్నదానానికి విరాళాలు అందజేయటం మంచి పరిణామం అని ప్రతి ఒక్కరు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాంపల్లి రాము, చిన్న ఏసు, గోనా శ్రీను, మేడి బసవయ్య, అద్దంకి తదితరులు పాల్గొన్నారు.



## జన గర్జన సభను ఆపటం బీఆర్ఎస్ నాయకుల తరం కాదు




తల్లాడ, జూన్ 30, ప్రభాతవార్త

రాహుల్‌గాంధి, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్కల సమక్షంలో పొంగులేటి శీనన్న కాంగ్రెస్‌లో చేరే తెలంగాణ జన గర్జన సభను ఆపటం బీఆర్ఎస్ నాయకుల తరం కాదని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవతారాయ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్సూరు తండా గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టి జనగర్జన సభకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ జనగర్జన సభకు వెళితే సంక్షేమ పథకాలు ఆపేస్తామని ఎమ్మెల్యే సండ్ర జనాన్ని బెదిరించటం సిగ్గు చేటన్నారు. ఆర్టిసి బస్సులు కేటాయించకుండా ప్రైవేట్ వాహన యజమానులను బెదిరించినా ప్రజలు లక్షలాదిగా తెలంగాణ జనగర్జన సభకు తరలివస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియూసి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరి రావి నాగేశ్వరరావు, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, మల్సూర్ తండా ఉప సర్పంచ్ గుగులోత్ బాలు నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ సైదేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హుస్సేన్ నాయక్, వార్డు మెంబర్ రెడ్యా నాయక్, రమేష్ నాయక్, భూక్య లక్ష్మి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఫజల్ రెహామాన్ బాబా, కంభంపాటి కాంతారావు, దండు యోహాన్, మోరుబోయిన ప్రసాద్ యాదవ్, పసల ఏడుకొండలు, వెల్లంపల్లి ఏడుకొండలు, ఉమామహేశ్వరరావు చారి తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్ ఫోర్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

కల్లూరు, జూన్ 30 ప్రభాతవార్త



గ్రూప్ ఫోర్త్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. కల్లూరులోని ఆర్డిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కల్లూరులోని ఐదు కేంద్రాలలో 1344 మంది సత్తుపల్లిలోని 15 కేంద్రాలలో 6960 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం గం. 5.00 వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఈ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సమీపంలోని గుమ్మికూడి ఉండరాదని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సిద్ధం చేసినట్లు, మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష పేపర్లు సత్తుపల్లిలోని కోశాగారంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లలో ఉంచినట్లు ఆర్డిఓ తెలిపారు. డివిజన్ పరిధిలోని కల్లూరు, సత్తుపల్లి పరిధిలో ఉన్న సిబ్బంది పోలీస్ వారితో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు వివరించారు. కట్టుదిట్టమైన పకట్బంధీగా పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గంట ముందే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలకు మంచినీటి బాటిళ్ళ పంపిణి



కల్లూరు, జూన్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీలకు సుమారు 4 వేల మందికి మంచినీటి బాటిళ్ళను శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల ఎంపిపి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, కాటంనేని వెంకటేశ్వరరావు, పేరువంచలో గ్రామ గౌరవాధ్యక్షులు అంకిరెడ్డి వెంకటరెడ్డి అనూషారెడ్డి, ముచ్చవరంలో గంగవరపు వెంకటేశ్వరరావు, చిన్నకోరుకొండిలో నామ రాధమ్మ, పెద్దకోరుకొండిలో వేము రత్తమ్మ, చెన్నూరులో సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, సొసైటి చైర్మన్ పాలెపు రామారావు, బత్తులపల్లిలో సత్యనారాయణరెడ్డి, కప్పలబంధంలో నందిగామ ప్రసాద్, లోకవరంలో తడికమళ్ళ నాగేంద్రమ్మ, కళ్యాణ కొండలరావు, కల్లూరులో లక్కినేని నీరజా, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర దంపతులు

సత్తుపల్లి,జూన్ 30, ప్రభాతవార్త:



సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాస స్వామిని శుక్రవారం దర్శించుకు న్నారు. ఎమ్మెల్యే దంప తులకు దేవస్థాన వేదపండితులు ఆశీర్వచనం అందించగా, టీటీడీ అధికారులు స్వామివారి శేషపట్టు వస్త్రాలు, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ప్రతి ఏడాది దర్శించునే కార్యక్రమంలో భాగంగా ఈ సారి కూడా దంపతులు వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. నియోజకవర్గ ప్రజలు స్వామివారి ఆశీస్సులత సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రార్ధించారు.

## మండల కాంగ్రెస్‌లో 'అసమ్మతి' సెగలు

నేలకొండపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):

ఈ నెల 2వ తేదీన ఖమ్మం నగరంలో జరగనున్న కాంగ్రెస్ జన గర్జన సభకు జన సమీకరణ కోసమై శుక్రవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్, పొంగులేటి వర్గీయుల సమావేశంలో 'అసమ్మతి' సెగలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్‌లోని వర్గవిభేదాలు మరొకమారు బహిర్గతమైనాయి. ఈ సమావేశంకు మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక వర్గం ముఖ్యనాయకులు గైర్‌హాజరైనారు. గ్రామాల వారీగా జన సమీకరణ పై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసారు. అయితే, ఈ సమావేశం పొంగులేటి వర్గీయులకు అనుకూలంగా ఉన్న కొందరు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేయడం కాంగ్రెస్‌లోని ఒక వర్గం నాయకులకు తీవ్ర అసంతృప్తిని కల్గించింది. గ్రామాల వారీగా కాంగ్రెస్ నాయకులకు ఆటోల కేటాయింపు, జనం తరలింపు కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశం కాస్తా మొక్కుబడిగానే ముగిసింది. మండల కాంగ్రెస్ పార్టీలో కొంత మంది



నాయకులు గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చెరువుమాధారం గ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒకరు తీవ్ర ఆగ్రహంతో




## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలి

ముదిగొండ, జూన్ 30, (ప్రభాతవార్త):

ముదిగొండ మండల కేంద్రంలోని ఉన్న ప్రైవేట్ స్కూలులు అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని ఎంపీడీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ.... ముదిగొండ మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూళ్ళలో విచ్చలవిడిగా బుక్స్, యూనిఫాం అమ్ముతున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర రూ. వేలకు వేలు వసూలు చేస్తున్నారు. ఫిట్‌నెస్ లేని బస్సులు, డ్రైవర్లతో ఎంతో మంది ఉన్నారని, బస్సు డ్రైవర్ల వల్ల ఫిట్‌నెస్ లేని బస్సుల వల్ల ఏ సమయంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని విద్యార్థి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. స్కూళ్ళకు రాని ఆన్‌లైన్ ద్వారా డబ్బులు రూ. వేలకు వేలు వసూలు చేస్తున్నారు. క్వాలిఫైడ్ టీచర్లను నియమించకుండా చాలీచాలని జీతాలతో 3సబ్జెక్టులకు కలిపి ఒక టీచర్‌ని కేటాయిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు అధిక భారంతో ఎగ్జామ్స్ ఏలా పాస్ అవుతారో...? అర్థం కావటం లేదని, పోయిన సంవత్సరం కూడా ఇలానే ఉందని ఆయన అన్నారు. అలాగే ఫైర్ ఎకోమెంట్ నిబంధనలను తుంగలో తొక్కి విచ్చలవిడిగా స్కూళ్ళలో పెడుతున్నారని, దీనిల్ల అగ్ని ప్రమాదం జరిగితే ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్ శూన్యమని, 2స్టెల్ల తర్వాత 3స్కోర్‌కి 2వైపులా మెట్లు ఉండాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా కానీ వీటిని కూడా పట్టించుకోవడం లేదని, అధిక ఫీజులు వసూలు



చేస్తూ తల్లిదండ్రులకు మోయలేని భారం మోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్యలన్నింటిని పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐగా పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోనాయకులు, మండల అధ్యక్షుడు పూరిమెట్ల సాయిరాం, రాజు, యాకూబ్, పవన్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీని వెంటనే చేయాలి



నేలకొండపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గత ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా హామీ ఇచ్చిన రూ.లక్ష రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ కమిటీ సమావేశం మండల నాయకుడు ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్, ప్రధానమంత్రి నరేంద్రమోడి రైతాంగ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారని ఆయన విమర్శించారు. అప్పుల భారంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నా నేటికి బిల్లులు చెల్లింపులు జరగక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. మధుకాన్ షుగర్స్ చెరుకు బిల్లులు చెల్లించక పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్యా కృష్ణ, సిరికొండ ఉమామహేశ్వరీ, బెల్లం లక్ష్మీ, బండి రామ్మూర్తి, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, గుగులోత్ వీరునాయక్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను సత్వరమే పరిష్కరించండి మహాప్రభో....

కామేపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో ఎస్సీ కాలనీకి వేసే సీసీ రోడ్డుపై చిన్నపాటి వర్షం వచ్చినా మోకాళ్ళ లోతు వర్షపు నీరు వచ్చి చేరి చిన్న పాటి చెరువును తలపిస్తుంది. ఈ పరిస్థితి గత 3సంవత్సరాల నుంచి నెలకొందని ఆ కాలనీ వాసులు శుక్రవారం ఆరోపించారు. కానీ సమస్యలను పరిష్కరించే నాధుడు లేదని వాపోయారు. నీరు నిల్వ వలన దోమలు వృద్ధి చెంది జరాల భారిన పడుతున్నామని పేర్కొన్నారు. తక్షణమే స్పదించి ఈ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలకులు పరిష్కరించి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

కామేపల్లి, (ప్రభాతవార్త):



ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులను శుక్రవారం ముందస్తు అరెస్ట్‌చేశారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఛలో ప్రగతి భవన్ ముట్టడికి పిలుపు నివ్వడంతో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బోడ మంగ్యాజీ నాయక్, మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్‌లను ముందస్తుగా అరెస్ట్ చేశారు. నాయకులను వెంటనే విడుదల చేయాలని లంబాడి గిరిజనులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.

## పీఆర్సీ కమిటీని వెంటనే వేయాలి

కామేపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):

గత పీఆర్సీ (2018) గడువు ముగియనున్న నేపథ్యంలో నూతన కమిటిని నియమించి రిపోర్ట్ వచ్చే లోపు ఐఆర్‌ను ప్రకటించాలని యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎం.నర్సింహారావు అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. బదిలీలు, ప్రమోషన్స్ షెడ్యూల్ కోర్టు తుది తీర్పుకు లోబడి చేపట్టాలని కోరారు. స్కూల్ గ్రాంట్స్ వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీఎస్ నాగేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## జన గర్జన సభను విజయవంతం చేయండి

పెనుబల్లి రూరల్, జూన్ 30 ,(ప్రభాతవార్త):

జూలై 2న ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు నున్నా రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సభకు ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ఇంచార్జి మాణిక్ ఠాక్రే , రేణుకా చౌదరిలు హాజరు కానున్నట్లు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి రాజకీయ సమాధి కట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉపసర్పంచ్ అర్జున్‌ను అభినందించిన మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి



కామేపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):

కామేపల్లి ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్‌ను మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి శుక్రవారం అభినందించారు. అర్జున్ ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా అధికారికంగా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు. అనంతరం జాయింట్ సిగ్నేచర్ పొందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు రాయల లక్ష్మణరావును కూడా దామోదర్‌రెడ్డి అభినందించారు. పంచాయితీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేసి పదవులకు వన్నెతెచ్చి ఆదర్శంగా నిలవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు భూక్యా లాలూనాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తరామదాసు మందిరంలో ఐఏఎస్ అధికారి పూజలు

నేలకొండపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):



నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరంను శుక్రవారం ఐఏఎస్ అధికారి, తమిళనాడు రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సెక్రటరీ వెంకటేష్ సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తరామదాసు ధ్యాన మందిరంను అంతా ఆయన కలియ తిరిగి పరిశీలించారు. రామదాసు ధ్యాన మందిరం ఆవరణలోని భక్తరామదాసు కాంస్య విగ్రహంను ఆయన సందర్శించారు. రామదాసు ధ్యాన మందిరం విశిష్టతను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్ పాల్గొన్నారు.

## కస్తూరిభా గాంధీ విద్యాలయానికి కంప్యూటర్‌లు వితరణ

కామేపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త):



కామేపల్లి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయానికి రూ.40 వేలు విలువైన 2కంప్యూటర్లను చల్లా తిరుమలరావు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వితరణగా అందజేశారు. విద్యార్థినీల ప్రయోజనార్థం కంప్యూటర్లను అందజేయడం పట్ల ఆ విద్యాలయం ప్రత్యేక అధికారి సిహెచ్ స్వాతి, ఉపాధ్యాయినీలు, సిబ్బంది చల్లా తిరుమలరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇక పోడు రైతులకు రైతు బంధు, ఉచిత విద్యుత్

**-ఖమ్మం జిల్లాలో పట్టాల పంపిణీ సభలో మంత్రి హరీష్‌రావు**

**-పోడుదారులకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ**

**-పార్టీకి పట్టిన పీడ విరగడ అయ్యింది .. శకుని పాత్రలు వెళ్ళిపోయాయి**

**-వెన్నుపోటు దారులు వెళ్ళిపోయారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన మంత్రి హరీష్‌రావు**




ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిన రైతులకు ఇక నుండి రైతు బంధు, ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తించే విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయం తీసుకున్నారని, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రం భక్తరామదాసు కళాక్షేత్రంలో అర్హులైన ,6589 మందికి గాను 13,139.05 ఎకరాలకు పోడు రైతులకు పట్టాలను మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ముందుగా గురువారం అకాల మరణం చెందిన వేద సాయిచంద్ మృతిపట్ల మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఖమ్మం, సత్తుపల్లి, ఇల్లందు నియోజకవర్గాల పరిధిలోని 77 గ్రామపంచాయతీలు, 9 మండలాల పరిధిలో ఉన్న 6589 మంది పోడు రైతులకు గాను 13,139.04 ఎకరాల పోడు రైతులకు పాస్ పుస్తకాలను మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. త సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ .. ఖమ్మం జిల్లాలో పార్టీకి పట్టిన పీడ విరగడ అయ్యిందని, శకుని పాత్రలు వెళ్ళిపోయామని అన్నారు. పార్టీలో ఇంతకాలం ఉన్న పార్టీ నేతలనే వెన్ను పోటు పొడిచే వాళ్ళు వెళ్ళి పోయారంటూ వివ ర్శలు గుప్పించారు. మాకు వద్దు అని పక్కన పెట్టిన అలాంటి వాళ్ళను కాంగ్రెస్ తీసుకుంటున్నదని, అరాచక వాది అని అన్నోళ్ళను ఇప్పుడు అదే పార్టీలో భట్టి చేర్చుకుంటున్నాడని విమర్శించారు.



ఇంతక ముందు ఒకటి గెలిచిన తొమ్మిది ఓడినం, ఈ సారి ఖమ్మంలో పదికి తొమ్మిది స్థానాలు గెలుస్తామన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో ఆసరా రూ.2000 లేదా రూ.4000 ఇస్తున్న రాష్ట్రం ఉందా ..? కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో రైతు బంధు, రైతు భీమా పథకాలు ఇస్తున్న రాష్ట్రం ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో అయినా కళ్యాణలక్ష్మీ అమలు జరుగుతుందా .. మిషన్ భగీరథ నీళ్ళు ఇస్తున్నారా .. సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అదే విధంగా కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో అయినా కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట లాంటిది కట్టారా .. కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కేసిఆర్ కిట్లు వంటివి ఇస్తున్నారా అని, తెలంగాణలో అమలవుతున్న ఏ ఒక్క పథకమైనా అమలవుతుందా .. కాంగ్రెస్ పాలనలో రైతన్నలు కరెంటు కోసం సబ్ స్టేషన్ ముందు ధర్నాలు చేయలేదా దమ్ముంటే చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో నేతన్నలు ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యలు లేవా .. ఖమ్మం వస్తున్న కాంగ్రెస్ నేత రాహూల్‌గాంధీ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. వారి వెంకట స్పెషల్ సీఎస్ రామకృష్ణరావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్సీ రాములు నాయక్, మేయర్ పూనుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వరరావు, కార్పొరేటర్‌లు, మాజీ ఎమ్మెల్యేలు మధన్‌లాల్, బానోత్ చంద్రావతి, అధికారులు ఉన్నారు.

## కేటీపీఎస్ ఉద్యోగిపై అధికారుల కొరడా

**- 'వార్త' కథనానికి స్పందన**

పాల్వంచ క్రైం, జూన్ 30 - ప్రభాతవార్త:

పాల్వంచలో నయా దందా చేస్తున్న కేటీపీఎస్ ఉద్యోగిపై అధికారులు కొరడా ఝులిపించారు. మార్చి నెలలో ఓ జాతీయ నేత విగ్రహం ఏర్పాటు చేయాలని పట్టణంలోని వ్యాపారస్తులు, పుర ప్రముఖులను చందా ఇవ్వాలని బెదిరించిన కేటీపీఎస్ ఉద్యోగిపై అందిన ఫిర్యాదు మేరకు అధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది మార్చి 18వ తేదీన 'వార్తా' దినపత్రికలో ప్రచురితమైన 'పాల్వంచలో నయాదందా' అనే శీర్షికకు అధికారులు స్పందించి పూర్తి విచారణ చేపట్టారు. విచారణలో కూడా సదరు వ్యక్తి దందాలకు పాల్పడినట్లు తేలడంతో పాల్వంచ నుంచి భూపాలపల్లి బీటీపీఎస్ విద్యుత్ కర్మాగారానికి బదిలీ చేసినట్లు సమాచారం. ఈ విషయంపై సీఈని వివరణ కోరగా... బదిలీ చేసినట్లు ధృవీకరించారు.

## గ్రూప్4 పరీక్షకు సర్వం సిద్ధం

**- జిల్లాలో 77 కేంద్రాలు... 27 వేల మంది అభ్యర్థులు**

**- అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సూచన**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 30 - ప్రభాతవార్త:

గ్రూప్ 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, చివరి నిమిషం వరకు వేచి ఉండి ఇబ్బందులు పడొద్దని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గ్రూప్ 4 పరీక్ష నిర్వహనకు శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి చీఫ్ సూపరింటెండెంట్‌లు, రూట్ అధికారులు, లైజన్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జూలై 1వ తేదీన శనివారం ఉదయం 8 గంటల నుంచి 9.45 గంటల వరకు, మద్యాహ్నం 1 గంట నుంచి 2.15 గంటల వరకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 12.30 గంటల వరకు, మ ద్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలు తూచా తప్పక పాటించాలని, పరీక్షకు హాజరయ్యే వారు సకాలంలో హాజరుకావాలని చెపానపరు. జిల్లాలో 77 పరీక్షా కేంద్రాల్లో 27 వేల మంది అభ్యర్థులు పరీక్షలు రానున్నాయని, 77 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 77 మంది లైజన్ ఆఫీసర్లు, 36 మంది రూట్ ఆఫీసర్లు నియమించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే సమయంలో అభ్యర్థులను నిశిత పరిశీలన చేయాలని, అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్‌లు వెంట తీసుకొని రావొద్దని, అనుమతి లేదని తెలిపారు.

ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, రూట్ అధికారులు, లైజన్ అధికారులు పాల్గొన్నారు.



## తరగతుల నిర్వహణకై అన్ని ఏర్పాటు చేయండి

**- మంత్రి హరీష్‌రావు**

**- పాత కలెక్టరేట్ భవనంలోని 8 ఎకరాల్లోని భవనాలను -6ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రులు హరీష్, పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం నుండి 100 సీట్లతో నిర్వహించనున్న కళాశాల తరగతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచలో పోడు భూముల పట్టాలను పంపిణీ అనంతరం హెలికాప్టర్ ద్వారా ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంకు మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్,ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నేరుగా పాత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి కొనసాగుతున్న ఆధునీకరణ పనులను మంత్రి హరీష్‌రావు పరిశీలించారు. మెడికల్ కళాశాలలో కొనసాగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుకున్న సమయానికి పనులన్ని పూర్తి చేసి సకాలంలో తరగుతుల నిర్వహించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పాత కలెక్టరేట్ భవనం 5 ఎకరాలు, ఆర్ అండ్ బీ కార్యాలయం 3 ఎకరాలు మొత్తం 8 ఎకరాల సువిశాల ప్రాంగణంలో కళాశాలను ఏర్పాటు చేశామని, ఈ విద్యా సంవత్సరం తరగతులు నిర్వహించేలా తగు చర్యలు చేపట్టామని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వివరించారు. కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023 -2024 విద్యా సంవత్సరం నుండి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం అనుమతి లభించిన ధరమిలా తరగుల నిర్వహణకు అంతా సిద్ధంగాఉందన్నారు. వారి వెంట స్పెషల్ సీఎస్ రామకృష్ణరావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్సీ రాములు నాయక్, మేయర్ పూనుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పీ.గౌతమ్, ఐటిడిఏ పీవో గౌతమ్, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, డీఎంఅండ్‌హెచ్‌వో మాలతీ, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## పోడు భూముల పట్టాల పంపిణీపై హర్షం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పోడు వ్యవసాయ రైతులకు హామీ ఇచ్చిన విధంగా పట్టాల పంపిణీ కార్యక్రమం పంపిణీ చేసి మాట నిలబెట్టుకున్నారని పలువురు దుమ్ముగూడెం మండలం ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం ప్రకటించారు. శుక్రవారం ప్రభుత్వం పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంతో దుమ్ముగూడెం మండలం నుండి అర్హులైన పలువురు రైతులు పోడు పట్టాలను అందుకున్నారు. ఈ పట్టాలను దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధుల చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ .. ఎన్నో సంవత్సరాలుగా పోడు పట్టాల కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు జారీ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. పట్టాలతో పాటు రైతుబంధు కూడా వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఉపాధ్యక్షుడు తునికా కామేష్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.